విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 364 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 26 మే 2026 | పేజీలు : 08 | వెల : 03
Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## గోదావరి పుష్కరాలు
# కాలుష్యరహితం

- గోదావరిలో కలిసే కాలుష్య జలాలపై సమగ్ర ఆడిట్
- పడవలో ప్రయాణించి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..?
- భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి'



**రాజమహేంద్రవరం**

గోదావరి పుష్కరాలు ఈసారి కాలుష్యత రహింతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. 'గోదావరి నదిలోకి కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక

వివరాలు 2లో..



## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

- నీట్ పరీక్షపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ..!
- అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా..

## రాష్ట్రంలో విభిన్న
# వాతావరణం

- ఓ వైపు భానుడి భగభగలు
- మరో వైపు ఆకస్మిక వానలు
- ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ సరళిలో మార్పులు
- భారీ వర్షాలు , ఈదురు గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది
- సతమతమవుతున్న ప్రజలు



**అమరావతి**

ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రమంతటా భానుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. ఈ కుండపోత వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాపాతం నమోదైంది. పాడేరు, హుకుంపేట, దుంబ్రిగూడ మండలాల్లో వీచిన తీవ్రమైన ఈదురుగాలులతో ఒక్కసారిగా బీభత్సం సృష్టించింది. వర్షం తీవ్రత కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి.

వివరాలు 2లో..




## యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర

- 'ఎర్రకోట' పేలుడు కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు
- లఖ్‌నవూలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదుల స్కెచ్
- రెక్కీ నిర్వహించిన ముష్కర డాక్టర్ల ముఠా
- ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

- ద్రవ్యోల్బణ మనిషి మోదీ: రాహుల్ ఫైర్
- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్‌లో పోస్టులు చేసిన కాంగ్రెస్ నాయకులు



## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

- నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- కేంద్రం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ
- 2024 మార్గదర్శకాల అమలుపై అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశం
- మళ్లీ పరీక్ష నిర్వహణపై పిటీషనర్ల డిమాండ్





## పద్మ పురస్కారాల
# ప్రదానం

- ధర్మేంద్ర తరఫున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని
- క్రీడల విభాగంలో పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్



## మరోసారి భారీగా
# పెరిగిన ధరలు


- విజయవాడలో లీటర్ పెట్రోల్ రూ.117.19, డీజిల్ రూ.104.88
- రాష్ట్రంలో పెట్రో భారం - మరోసారి పెరిగిన ధరలు
- పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెంపు
- రెండు వారాల వ్యవధిలో నాలుగోసారి పెంపు

**అమరావతి**

దేశవ్యాప్తంగా చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. ప్రధాన ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వినియోగదారులపై నాలుగోసారి ధర పెంపు నిర్ణయాన్ని అమల్లోకి తీసుకొచ్చాయి. పది రోజుల వ్యవధిలోనే లీటరు పెట్రోలుపై 8 రూపాయల 2 పైసలు, డీజిల్ పై 7

వివరాలు 2లో..

## పరిశ్రమల రంగం మరింత
# బలోపేతం



- కుప్పం, మంగళగిరి, పిఠాపురంలో స్మార్ట్ విలేజ్ సెంటర్ కేంద్రాలు
- 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- ఈ ఏడాది 5 లక్షల డ్వాక్రా మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా మారుస్తాం
- చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా ఎంఎస్ఎంఈలు మార్చేస్తాయి
- దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదే
- విజయవాడ 'ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్-2026'లో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని అన్నారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీతోపాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం వెల్లడించారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదిక పైకి వచ్చాయన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద

వివరాలు 2లో..



## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..

- సహకార బ్యాంకులో వ్యవసాయ రుణాలు రద్దు
- ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం
- ది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే..

# యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర



దిల్లీలోని ఎర్రకోట బాంబు పేలుడు కేసుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేసిన దర్యాప్తులో భయంకరమైన ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీతో పాటు, జనాలు ఎక్కువగా తిరిగే పలు ప్రముఖ ప్రాంతాల్లో వరుస ఉగ్రదాడులు జరపడానికి నిందితులు ప్లాన్ చేసినట్లు అధికారిక వర్గాలు సోమవారం తెలిపాయి. "ఈ ఉగ్రకుట్రలో భాగంగానే ఎర్రకోట పేలుడు నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహీన్ సయూద్‌లు హరియాణాలోని ఫరీదాబాద్ నుంచి లఖ్‌నవూకు వెళ్లారు. ముందే వేసుకున్న ప్లాన్ ప్రకారం 2025 ఆగస్టు 25 నుంచి 30 మధ్య వీరు లఖ్‌నవూలో రెక్కీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని కీలక భవనాలపై దాడులకు ప్లాన్ చేశారు. అందులో భాగంగా యూపీ అసెంబ్లీ, బాపు భవన్ (సివిల్ సెక్రటేరియట్)తో పాటు జనాలు భారీగా వచ్చే ఇమాంబరా, లాల్‌బాగ్, అమీనాబాద్ ప్రాంతాలపై ముజమ్మిల్ రెక్కీ నిర్వహించాడు. ఈ ప్రాంతాలు తమ ఉగ్రదాడులకు సరిగ్గా సరిపోతాయని నిందితులు భావించారు. ఈ భవన సముదాయాల సమీపంలో పేలుడు పదార్థాలతో నింపిన కారును పేల్చాలని వారు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు" అని ఓ ఎన్ఐఏ అధికారి తెలిపారు.

**మదర్ ఆఫ్ సైతాన్**

ఎన్ఐఏ దర్యాప్తులో మరో కీలక విషయం కూడా బయటపడింది. లఖ్‌నవూలో 'ట్రైఅసిటోన్ ట్రైపెరాక్సైడ్' (టీఏటీపీ) తయారీకి అవసరమైన రెండు రసాయనాలు (ప్రికర్సర్ కెమికల్స్) దొరికే షాపుల కోసం ముజమ్మిల్ తన ఫోన్‌లో వెతికాడు. 'మదర్ ఆఫ్ సైతాన్' అని పిలిచేఈ టీఏటీపీ రసాయనం అత్యంత ప్రమాదకరమైనది. 2025 నవంబర్ 10వ తేదీన దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో కూడా ఇదే రసాయనాన్ని ఉపయోగించారు. ముజమ్మిల్ ఆదేశాల మేరకు షాహీన్ ఆ రసాయన దుకాణాల పేర్లను తన సొంత చేతిరాతతో ఒక కాగితంపై రాసుకుంది. ఆ తర్వాత దీనిని ఆమె తన ఫోన్‌లో ఫొటో తీసుకుంది. ఆ లిస్టును ఎన్?ఐఏ అధికారులు ఆమె ఫోన్ నుంచే స్వాధీనం చేసుకున్నారు.

**బంధువుల ఇంట్లో ఉగ్రవాదుల బస**

లఖ్‌నవూకు రెక్కీ కోసం వచ్చిన ఆ ఇద్దరు ఉగ్రవాదులు లాల్‌బాగ్‌లోని ఖందారీ బజారులో ఉన్న షాహీన్ బంధువుల ఇంట్లో బస చేశారు. ఆ తర్వాత లఖ్?నవూకు చెందిన, ఆ నగరంపై పూర్తి అవగాహన ఉన్న ఒక వ్యక్తి(సాక్షి)ని ముజమ్మిల్ సంప్రదించాడు. తాను చెప్పిన రసాయన దుకాణాలకు స్వయంగా వెళ్లి, సదరు కెమికల్స్ భారీ పరిమాణంలో ఉన్నాయో, లేవో కనుక్కోవాలని కోరాడు. ముజమ్మిల్ బయటి వ్యక్తి కావడం వల్ల నేరుగా వెళ్తే అనుమానం వస్తుందని గ్రహించి, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు స్థానికుడైన ఆ వ్యక్తిని ఈ పని కోసం వాడుకున్నట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి.

**బాంబులు తయారీ కోసం ప్లాన్**

అధికారిక వర్గాల ప్రకారం, ఎర్రకోట పేలుడు కోసం ఈ ఉగ్రవాదులు హరియాణా రాష్ట్రంలో, ఫరీదాబాద్?లోని ఖోరి జమాల్?పూర్?లో ఒక అద్దె ఇంట్లో రహస్యంగా ఉంటూ బాంబులు తయారు చేశారు. అదే విధంగా బాంబులు తయారు చేసేందుకు లఖ్?నవూ నగర శివార్లలో కూడా ఒక నిర్జన ప్రదేశాన్ని వారు వెతికారు. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా పేలుడు పదార్థాలు తయారు చేయాలని ప్లాన్ చేశారు. ఎన్?ఐఏ పలువురు ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పిన వివరాలను సేకరించింది. తమకు దొరికిన ఆధారాలతో సాంకేతిక విశ్లేషణ (టెక్నికల్ అనాలసిస్?) చేసింది. ఉగ్రవాదులకు నిధులు అందే మార్గాలను ట్రేస్ చేసింది. వీటన్నింటినీ లింక్? చేస్తూ ఎన్?ఐఏ జరిపిన సమగ్ర దర్యాప్తులో, టెర్రరిస్టులు లఖ్?నవూలో చేపట్టాలనుకున్న ఉగ్ర దాడుల గురించి తెలిసింది.

**ఉగ్రకుట్ర భగ్నం చేశారిలా!**

2025 నవంబర్? 10న దేశరాజధాని దిల్లీలో ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగింది. ఈ ఉగ్రదాడి గురించి మే 14న ఎన్?ఐఏ 7,500 పేజీల ఛార్జ్?షీట్?ను కోర్టులో దాఖలు చేసింది. అందులో ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నాయి. 'అల్–?ఖైదా ఇన్? ది ఇండియన్ సబ్?కాంటినెంట్?' (ఏక్యూఐఎస్?) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న 'అన్సార్? గజ్వాతుల్ హింద్?' ఉగ్రముఠా ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్?నవూను తమ రహస్య స్థావరంగా మార్చుకోవాలని చూసిందని ఎన్?ఐఏ పేర్కొంది. ఎర్రకోట పేలుడుకు వాడిన బాంబును మళ్లీ అదే సాంకేతికతతో తయారు చేసి లఖ్?నవూలో వరుస పేలుళ్లు జరపడమే వీరి లక్ష్యమని తెలిపింది. అయితే ఎన్?ఐఏ ఈ ఉగ్రకుట్రను ముందుగానే పసిగట్టడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఉగ్రముఠాలో వైద్యులు ఉండడంతో దీనిని 'డాక్టర్స్ ముఠా' లేదా 'వైట్?కాలర్ టెర్రరిస్టులు' అని పిలుస్తున్నారు. వీరు ముందుగా వైద్య వృత్తిలో ఉండి, ఆ తర్వాత ఏక్యూఐఎస్?, అన్సార్? గజ్వాతుల్ హింద్? తీవ్రవాద సంస్థల భావజాలానికి ఆకర్షితులయ్యారు. అయితే వీరి ఉగ్రకుట్రను ఎన్?ఐఏ భగ్నం చేసింది.

# పద్మ పురస్కారాల ప్రదానం





రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ధర్మేంద్ర పేరు ప్రకటించగానే ఆయన కూతురు అహానా డియోల్ భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఈ గౌరవం తమ కుటుంబానికే కాకుండా యావత్ దేశానికి ఆనంద క్షణం అని హేమా మాలిని ఏఎన్ఐతో అన్నారు. "ఇది మమ్మల్ని చాలా సంతోషపరుస్తుంది, యావత్ దేశం సంతోషంగా ఉంది. ఇది ముందే వచ్చి ఉంటే, ధర్మేంద్రజీ చాలా సంతోషించేవారు. ఆయన్ని చూసి అభిమానులు మరింత సంతోషించేవారు." అని ఆమె అన్నారు.

**హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ పురస్కారం**

కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ, కళల విభాగంలో ఆర్. గణేశ్, వాణిజ్యం-పరిశ్రమలు విభాగంలో ఉదయ్ కోటక్‌లు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మరణాంతరం వీకే మల్హోత్రాకు పద్మ భూషణ్ ప్రకటించగా, ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు. క్రీడల విభాగంలో భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

మెడిసెన్ విభాగంలో తెలంగాణకు చెందిన వైద్యులు గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి పద్మ అవార్డులు అందుకున్నారు. కళల విభాగంలో దీపికా రెడ్డి పద్మ అవార్డు అందుకోగా సాహిత్యం- విద్య విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంపటి కుటుంబ శాస్త్రి పద్మ పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు పద్మ అవార్డు ప్రకటించగా ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కార గ్రహీతల అధికారిక జాబితాను ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. 2026 సంవత్సరానికిగానూ మొత్తం 131 పద్మ పురస్కారాల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలుపగా, మిగతా అవార్డులను రెండో విడత జరిగే కార్యక్రమంలో అందజేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. కళలు, సాహిత్యం, సామాజిక సేవ, వైద్యం, విద్య, ప్రజా సేవ వంటి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు సమాజానికి అందించిన విశిష్ట సేవలు, అంకితభావం, దీర్ఘకాలిక కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాలను అందజేస్తారు.


**పద్మవిభూషణ్?**

ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్
అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్
కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్
సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

**పద్మభూషణ్?**

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)- అమెరికా
మమ్ముట్టి (కళలు)- కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)- మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)- తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)- మహారాష్ట్ర
ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)- తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)- కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం-పరిశ్రమలు)- మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- దిల్లీ
వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)- కేరళ
విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)- అమెరికా
భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)- ఉత్తరాఖండ్

## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..



తమిళనాడు రైతులకు సీఎం విజయ్ శుభవార్త చెప్పారు. సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు గరిష్టంగా రూ.50,000 వరకు రుణమాఫీ లభిస్తుంది. ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే. విజయ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పేద, సన్నకారు రైతులకు అప్పుల నుంచి భారీ ఊరట లభించనుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల తమిళనాడులోని 14.22 లక్షల మంది రైతులకు మేలు జరగనుంది. ఈ రుణ మాఫీ వల్ల ప్రభుత్వానికి రూ.2,044 కోట్ల భారం పడుతుంది. ఇటీవలి కాలంలో సీఎంగా విజయ్ తీసుకున్న కీలక నిర్ణయం ఇది. మరోవైపు కావేరి నదిపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టనున్న మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్ నిర్మాణంపై కూడా అధికారులతో సీఎం విజయ్ చర్చించారు. రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది. కావేరి నదీ జలాల విషయంలో తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇక, మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్‌కు ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం భూమి పూజ నిర్వహించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తమ రైతుల హక్కులకు నష్టం జరుగుతుందనేది తమిళనాడు ప్రభుత్వ వాదన. ఈ విషయంలో గతంలో తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను ఇటీవలే సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశం కేంద్ర నిపుణుల పరిధిలోకి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తదుపరి న్యాయబద్ధమైన చర్యలను వేగవంతం చేయాలని సీఎం విజయ్ ఆదేశించారు. మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్ ద్వారా తమ రాష్ట్రానికి తాగునీటి సమస్య తీరుతుందని, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుందని కర్ణాటక ప్రభుత్వం చెబుతోంది.

## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

2026 జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షను సజావుగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు, అడ్మినిస్ట్రేటర్లకు లేఖ రాశారు. ప్రస్తుతం దేశంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యం, హెల్త్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షా హాళ్లలో అన్ని అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలో పరీక్షలు నిర్వహించే జిల్లా అధికారులు, అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, అలాగే ఇతర విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. అలాగే అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాల న్నారు. విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలను కోరారు.

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదుపును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని ఆరోపించింది. ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోంది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్పటికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతున్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఈ పెరుగుదల ధోరణి ఇలాగే కొనసాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. "ద్రవ్యోల్బణ సూత్రధారి మోదీ మళ్లీ ఆయన పనితనం చూపించారు. మీ జేబును నిశ్శబ్దంగా దోచుకునేలా పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతున్నారు. కానీ మోదీ ఆ ??సమయంలో ఎన్నికలతో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే, పెట్రోల్-డీజిల్ ధరను రూ.8 పెంచారు. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, మిగతా సమయంలో ప్రజల జేబులకు చిల్లు పెట్టడమే ద్రవ్యోల్బణ మానవుడు మోదీ చేసే ఏకైక పని"

**'ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదు'**

ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం పెరిగాయని ఖర్గే వెల్లడించారు. కానీ 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41 మాత్రమే అన్నారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ ధరను 43.01 శాతం పెంచిందన్నారు.

**67.87 శాతానికి పెరుగుదల**

డీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని అయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజలకంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం బీజేపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు. "గత 12 ఏళ్లలో ప్రభుత్వం రూ. 42 లక్షల కోట్లు దోచుకుంది. ఇది రోజుకు దాదాపు రూ.1,000కి సమానం. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లకు మరో దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై ప్రభావాన్ని చూపుతుంది. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తుంది" అని ఖర్గే అన్నారు.

## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అంశం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్పట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమలుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదించారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలుపై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియజేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాకృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది.

# పచ్చిరొట్టె జీలుగు, పంపిణీ చేసిన, మార్కెట్ చైర్మన్ వెంగళరావు,



**చేగుంట పెన్ సత్తా ప్రతినిధి :**
చేగుంట మండల కేంద్రంలోనీ చేగుంట ఆగ్రోస్ 2 రైతు సేవ కేంద్రంలో, సోమవారం ఏర్పాటు చేసిన వ్యవసాయ సబ్సిడీ పచ్చిరొట్టె, జీలుగు విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు పాల్గొన్నారు,
ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెహమ్మద్ ముజామిల్, ఆగ్రోస్ యజమాని అల్లం శ్రీకాంత్ యాదవ్, ఊరడి యాదగిరి యాదవ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు,

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పవర్ లిఫ్టింగ్ లో పతకాల పంట.

**జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి :**,హైదరాబాదులోని సనత్ నగర్ లో సబ్ జూనియర్- జూనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 04 బంగారు పతకాలు,01 రజిత పతకం, 02 కాంశ్య పతకాలు, మొత్తం మీద ఏడు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. వీరిలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెమ్ వంశీకి బంగారు పతకం, డివి శంకర్రావుకు బంగారు పతకం, మహంతి వెంకటకృష్ణాజీకి కాంశ్య పతకం, పాల్వంచకు చెందిన పి రాజేష్ కు బంగారు పతకం, దివాకర్ కు రజిత పతకం, శేషు కు కాంశ్య పతకం, మణుగూరుకు చెందిన తోలెం పార్థు టెండూల్కర్ కు బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, మరియు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు గ్రీన్ భద్రాద్రి సభ్యులు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అందజేశారు.

## సమస్యల పరిష్కారం పేరుతో పార్టీ నాయకులు చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టితే వారిపై చర్యలు

**ఎస్.ఐ వీరేందర్ చింతకాని.**



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి** ::తేదీ 22- 5 -2026 నాడు చింతకాని సొసైటీ కి తాళం వేసిన విషయంలో రైతుల మీద ఎలాంటి కేసు నమోదు కాలేదు. ఆ సమయంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన పొనుగోటి రత్నాకర్ ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ చింతకాని, జనగ బోయిన కిట్టయ్య బిఆర్ఎస్ మండల్ లీడర్ మరియు ఆకుల చంద్రయ్య బిఆర్ఎస్ మండల్ లీడర్ ముగ్గురు వ్యక్తులు మా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే ముందుగా లారీలు పంపించాలి అని అక్కడున్న రైతులను మరియు సొసైటీ సిబ్బందిని లోపలికి పోనివ్వకుండా గేటుకు తాళం వేయడం జరిగింది. ఆ విషయంలో చింతకాని సొసైటీ సిబ్బంది ఇచ్చిన దరఖాస్తు పై ఆ ముగ్గురు పైన మాత్రమే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.రైతుల పైన కేసును నమోదు చేసినారు అనేది అవాస్తవం. నాయకుల పై చట్టపరంగా నమోదు చేసిన కేసులను కొంతమంది వ్యక్తులు రైతులు పై కేసులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు రైతులపై ఎటువంటి కేసు నమోదు కాలేదు. మొక్కజొన్న కొనుగోలు సంబంధించి రైతులకు ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వస్తే సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడతాయి. సమస్యల పరిష్కారం పేరుతో పార్టీ నాయకులు ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టినైతే వారిపైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన...

**జోగులాంబ గద్వాల జిల్లా పెన్ సత్తా ప్రతినిధి :**
జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య ౧+ూ+ణజఖీూ చైర్ పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య (౧+ూ+ణజఖీూ) చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా తమపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ, రైతు సంక్షేమ, పశుసంవర్ధక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో సరిత తిరుపతయ్య గద్వాల(నడిగడ్డ) నియోజకవర్గ పరిధిలోని పలు కీలక ప్రజా సమస్యలను, మౌలిక వసతుల కల్పనను మరియు పెండింగ్ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నడిగడ్డ ప్రాంత ప్రగతికి, నియోజకవర్గ అభ్యున్నతికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.
?శ్రీమతి సరిత తిరుపతయ్య విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. గద్వాల నియోజకవర్గ సమగ్ర వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన సమాఖ్య ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెంపకందారుల సంక్షేమానికి సరికొత్త పథకాలతో ముందుకు సాగాలని, నిరంతరం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.



## ఎమ్మెల్యే పై చేసినా ఆరోపణలు ఖండించిన మండల నాయకులు.



**తల్లాడ, పెన్ సత్తా ప్రతినిధి** :తల్లాడ మండలంలో శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ నివాసంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పై నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో జిఎన్ఆర్ గార్డెన్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాపా సుధాకర్ మరియు కొంతమంది నాయకులు ఎమ్మెల్యే గారిపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఒంటెద్దు పోకడలు పోతున్నారని పాత కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్నారని చేసిన ఆరోపణలను మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ ముక్తకంఠంతో ఖండించారు ఎమ్మెల్యే గారు ఇప్పటివరకు సత్తుపల్లి నియోజకవర్గం లో పాత కాంగ్రెస్ కార్యకర్తలని గుర్తించి వారికి పదవులు ఇచ్చి వారికి తగిన గౌరవం ఇస్తున్నారని ఆ విధంగా పాత కాంగ్రెస్ నాయకులను గుర్తించిన ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే పేరు తెచ్చుకున్నారని మండల నాయకులు అన్నారు అదేవిధంగా ఇప్పటివరకు ఇచ్చిన పదవులన్నీ కూడా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వడం జరిగిందని నాయకుల పేర్కొన్నారు ఇకముందు భవిష్యత్తులో ఇచ్చే పదవులు అయినా నామినేటెడ్ పోస్టులేనా ఎమ్మెల్యే గారు తీసుకునే నిర్ణయాలకు తామందరం కట్టుబడి ఉంటామని ఈ సమావేశంలో పాల్గొన్న 18 మంది సర్పంచులు ఉప సర్పంచులు మండల ముఖ్య నాయకులందరూ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అనేవి లేకుండా అందరినీ కలుపుకొని రాబోయే కాలంలో ఐక్యతగా కొనసాగాలని మండల నాయకులందరూ సూచించారు ఈ కార్యక్రమంలో
1.అన్నారుగూడెం,: గ్రామం నుండి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లికార్జున్ తాళ్ల జోసెఫ్
2. తల్లాడ: మేజర్ పంచాయతీ నుండి
మరో జిల్లా కార్యదర్శి కేతేపల్లి భాస్కరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి గొడుగునూరు లక్ష్మిరెడ్డి గొడుగునూరు శ్రీనివాసరెడ్డి మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్ మొక్క బసవయ్య రాయల రాము.
3. మల్లారం ,: సర్పంచ్ కటి కిరణ్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారామయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య అంజయ్య మేడి కృష్ణ తోట మురళి ధనకొండ జగన్.
4. అంబేద్కర్ నగర్: సర్పంచ్ మర్సకట్ల ఇందిర ఉప సర్పంచ్ మరియు జిల్లా కార్యదర్శి మర్సకట్ల బాబు
5. గోపాల్ పేట . సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటి
6. రెడ్డిగూడెం: సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు ఉపసర్పంచ్ పైడిపల్లి జగన్ మాజీ సర్పంచులు పైడిపల్లి కిషోర్ కాంపల్లి వంశీ
7. బాలాపేట: పడాల రత్తయ్య పాలెపు రామారావు
8. గొల్లగూడెం: దుండేటి వీరారెడ్డి కోడూరి రాము గుండేటి వెంకట కృష్ణారెడ్డి
9. బిల్లుపాడు: సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రమేష్
10. పినపాక; సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు
11. రామచంద్రపురం: సర్పంచ్ తోట రామారావు ఉపసర్పంచ్ నునావత్ వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ రేగల రామారావు
12. మంగాపురం: సర్పంచ్ దగ్గు దేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జర్లపూడి చింటూ
13. తెలగారం: సర్పంచ్ భూక్య కాళోజి ఉపసర్పంచ్ సిలువేరు నరసింహారావు వారాల అజయ్
14. మిట్టపల్లి: సర్పంచ్ పోట్రూ స్వప్న శరత్ పోట్రూ శరత్
15. నూతనకల్: సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి . గణేశుల రవి అడపా అనిల్ కళ్యాణ వెంకటయ్య
16. గూడూరు :సర్పంచ్. బోడ మౌనిక .దొడ్డ రామకృష్ణ
17. రంగం బంజర: సర్పంచ్ దేవరపల్లి శ్రీను మాజీ ఎంపీటీసీ పగడాల లచ్చిరెడ్డి
18. ముద్దునూర్: సర్పంచ్ ఎర్రమల రామ్ మోహన రెడ్డి. ఇనపనూరి సీతయ్య
19. కేశవాపురం: మాజీ సర్పంచ్ వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు
20. లక్ష్మీపురం: సర్పంచ్ ఇనుపనూరి అచ్చమ్మ ఉప సర్పంచ్ బండి బాలసౌరి
21. కల కుడిమ: సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు కొమ్మినేని అర్జున్ రావు మాజీ సర్పంచ్ ఆధూరి ఏసు
22. బస్వాపురం: మాజీ సర్పంచ్ వెంకట మైబు కృష్ణారెడ్డి
23. కుర్నవల్లి : అన్నం కోటిరెడ్డి సత్యరెడ్డి
24. మన్నూర్ తండా : బానోత్ సౌందర్య బానోత్ కృష్ణ బానోతు బాల
25. రామానుజవరం: నాగిరెడ్డి శీలం తదితరులు
26. కొత్త వెంకటగిరి: సర్పంచ్ దీవెల4 వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ రామకృష్ణ చారి
27. అంజనాపురం: కొమ్మినేని ప్రభాకర్ కొమ్మినేని విద్యాసాగర్. ఇంకా ఈవిధ గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్లు మాజీ ఉపసర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## చోరి కేసులో నిందుతులకు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ చింతకాని.**

**చింతకాని పోలీసు సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.**



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి : ప్రతినిధి.**వదనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈ ఏడాది జనవరి 15 న తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20 తేదిన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు కొంత నగదు, టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులైన కాకరకాయల నరేష్ (వందనం, కందుకూరి) సోమాచారి (సత్తుపల్లి) అను వారి వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి నిందుతులను రిమాండ్ కు తరలించడం జరిగింది. దీనిలో నిందుతులను శిక్ష పడే విధంగా సరైన సాక్షాలను సేకరించి కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేయగా మూడోవ అదనపు జీఖీజవీ ఎశీబతీ మెజిస్ట్రేట్ ఏ. ప్రవీణ్ మూడు సంవత్సరాలు జైలు శిక్ష, ఐదు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. దీనిలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీ. రాహుల్, విచారణ అధికారి ఎస్సై వీరేందర్, కోర్టు లేజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినంధించారు.
నేరం చేసిన నిందుతులు చట్టం నుండి తప్పించు కోలేరని,

# 27న మెడిప్లేస్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం.

**ప్రారంభికులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**




**వలిగొండ మండలం పెన్ సత్తా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో మెడిప్లస్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ఓనర్, బత్తిని సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ, 27 తారీఖున మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మేడిప్లేస్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ షాపు ప్రారంభం ఉంటుందని మండల ప్రజలు 11 గంటలకు హాజరై ఈ ప్రారంభోత్సవాన్ని దిగ్విజయం చేయాలని మీడియా ద్వారా కోరినారు.

## తిర్లాపురం గ్రామంలో మిషన్ భగీరథ గేట్ వాల్ రిపేర్ చేపించిన గ్రామ సర్పంచ్.




**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి** :చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో మిషన్ భగీరథకు సంబంధించి గేట్ వాల్ ఫెయిల్ అయి నీళ్లు వృధాగా పోతున్నాయి. ఇది గమనించిన గ్రామ సర్పంచ్ ఎండాకాలంలో తాగునీరు వృథా కాకుండా మరియు గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు, తిర్లాపురం సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఆదేశాల మేరకు గేట్‌వాల్ రిపేర్ చేసి ప్రతీ ఇంటికీ నీటి సరఫరా వచ్చే విధంగా ఏర్పాటు చేయటం జరిగినది . తాగునీరు సమస్యలను త్వరగా పరిష్కరించినందుకు గ్రామ సర్పంచ్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండల ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి.

**గర్భశయా ముఖ ద్వారా క్యాన్సర్ కు సంబంధించిన టీకాలు వినియోగించుకోండి .**

**చింతకాని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్**



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి** మనకి గత 70 రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా హెచ్ పి వివూఎ అనగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ కు సంబంధించిన టీకా ప్రారంభించడం జరిగినది కావున ఈ యొక్క టీకా చానా విలువైనది మరియు చాలా ఖరీదైనది 14 సంవత్సరాల నిండిన బాలికలకు మాత్రమే 15 సంవత్సరాల లోపు వయసు గల బాలికలకు మన చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇంకొక వారం రోజులే గడువు ఉన్నది కావున ఏ ఊరు వారైనా ఎక్కడ వారైనా మన చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వినియోగించుకోగలరు పైన తెలిపిన వయసు వారే అర్హులు కాబట్టి ఈ విషయాన్ని గమనించి మండల ప్రజలు అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులు విషయాన్ని అందరికీ చేరవేయవలసిందిగా విన్నవించుకుంటున్నాము.
గమనిక... బాలిక వచ్చేటప్పుడు ఆధార్ కార్డు మరియు తల్లిది గాని తండ్రి గాని మొబైల్ వెంట తీసుకొని రాగలరు...........
ఈ యొక్క వ్యాక్సిన్ మా డిపార్ట్మెంట్ ఆరోగ్య కార్యకర్తలు ఆశలు అందరి సహకారంతో సక్సెస్ చేద్దామని చింతకాని మండలాన్ని ముందంజలో ఉంచుదామని మీ ఆశీస్సులతో...........
చింతకాని వైద్యాధికారి

# సిపిఎం రాష్ట్ర నేత సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బృందం
- సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి**
చింతకాని మండల పరిధిలోనే పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర బృందం సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం, జిల్లా నాయకత్వం, సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం ఈ వినతి పత్రం అందజేశారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావును పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కాంద్ర పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తోపాటు మరికొంతమంది గుర్తి తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి 31 అక్టోబర్ 2025 అత్యంత దారుణంగా హత్య చేశారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. సామినేని రామారావు బతికి ఉంటే పాతర్లపాడులో సిపిఎం ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన పైన పేర్కొన్న వారు కుట్రపన్నీ అత్యంత కిరాతకంగా హత్య చేశారని వివరించారు. రామారావు హత్య జరిగి నేటికీ ఏడు నెలలు అవుతుందని పేర్కొన్నారు. తన భర్తను హత్య చేసిన వారిని తాను స్వయంగా చూసి వారి పేర్లు కూడా చెప్పి చింతకాని పోలీస్ స్టేషన్ లో సామినేని రామారావు భార్య స్వరాజ్యం పిటిషన్ ఇచ్చారని తెలిపారు. కానీ పోలీసుల నేటి సామినేని రామారావు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయలేదని పేర్కొన్నారు రామారావు నిస్వార్థ ప్రజానాయకుడని తెలిపారు. పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లు ఏకగ్రీవ సర్పంచిగా పనిచేశారని, ఆయన సతీమణి స్వరాజ్యం ఒకసారి సర్పంచ్ గా పని చేశారని తెలిపారు. పేదలకు సొంత స్థలాన్ని ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర రామారావుది అని తెలిపారు. సిపిఎం జిల్లా, రాష్ట్ర నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. సుమారు 50 సంవత్సరాలు పాటు సిపిఎం లో, ప్రజా సంఘాలలో పని చేశారని తెలిపారు. పేదలు, రైతుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారు అన్నారు. గత కొంతకాలంగా పాతర్లపాడులో రామారావు ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని, ఇది సహించలేని సంఘ విద్రోహ శక్తులు ఆయన ఉంటే మనుగడ సాగదని భావించి కుట్ర చేసి హత్య చేశారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. రామారావుని హత్య చేసిన హంతకులను, కుట్రకు పాల్పడిన వారిని అరెస్టు చేసి చట్టా రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టీ జ్యోతి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మల్లు లక్ష్మి, తీగల సాగర్ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఉన్నారు.






## వివాహ వార్షికోత్సవం సందర్భంగా దేవస్థానానికి వాటర్ ఫ్రిజ్‌లు, అన్నదానానికి విరాళం.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి :** ఆర్ కే షాపింగ్ మాల్ అధినేత, భద్రాచలం ది క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దొడ్డిపట్ల కోటేష్, దుర్గ భ్రమరాంబ దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా రామాలయానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు రూ.20,000 విలువ గల రెండు వాటర్ ఫ్రిజ్‌లను ఆలయ అధికారులకు అందజేశారు. అదేవిధంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.30,116 విలువ గల చెక్కును టెంపుల్ సూపరింటెండెంట్ సాయిబాబాకు అందించారు. భక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తామని దొడ్డిపట్ల కోటేష్ దంపతులు తెలిపారు.
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ నాయకులు సరెళ్ళ వెంకటేష్, కొత్త శ్రీనివాస్, శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాలిసెట్, టీజీఐఆర్‌సెట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ అభినందనలు




**వనపర్తి జిల్లా: పెన్ సత్తా ప్రతినిధి :**తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థుల విజయం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., పేర్కొన్నారు.
వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పాలిసెట్, టీజీఐఆర్‌సెట్–2026 ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విజ్డమ్ అకాడమీ విద్యార్థులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా లక్ష్యం, క్రమశిక్షణ, పట్టుదలతో రాష్ట్ర, దేశ స్థాయిలో విజయాలు సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల త్యాగం, గురువుల మార్గదర్శనం, విద్యార్థుల కష్టపడి చదివే తత్వం కలిసి వచ్చినప్పుడే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.
మొబైల్ ఫోన్లు, వ్యర్థ అలవాట్లకు దూరంగా ఉండి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సాధించిన ర్యాంకులు జీవితంలో తొలి అడుగు మాత్రమేనని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి మంచి ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఘవపురం గ్రామపంచాయతీ వివో బిల్డింగ్ కుశంకుస్థాపన... చేసిన . సర్పంచ్ కోటమ్మ



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి : ప్రతినిధి.** చింతకాని మండలం రాఘవపురం గ్రామపంచాయతీ వివో బిల్డింగ్ కు సర్పంచ్ కాంపల్లి కోటమ్మ శంకుస్థాపన చేశారు, కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రావు మాట్లాడుతూ మహిళలకు వివో బిల్డింగులు నెలవారి కార్యక్రమాలు కు ఉపయోగపడతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జగదీష్, ఏపిఎం నాగ పుల్లారావు, పంచాయతీరాజ్ ఏఈ రఘు, సి సి నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, వార్డు సభ్యులు దొబ్బల నరసింహారావు, సింగారపు నాగమ్మ, కాంపల్లి రమేష్, డ్వాక్రా గ్రూప్ లీడర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

## తిర్లాపురం గ్రామంలో పంట అవశేషాలపై కాల్చివేత్తలపై అవగాహన సదస్సు కార్యక్రమం.

**తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో...**





**పెన్ సత్తా ప్రతినిధి :.** చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంటఅవశేషాలపై కాల్చివేత్తలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు జగన్నాధపురం రైతు వేదిక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కార్తీక్ హాజరయ్యారు.
గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...భూమిని సారవంతంగా ఉండేవిధంగా చూసుకోవాలి. పంట సాగులో దిగుబడులు పెరగాలంటే పతి రైతు నేలను కాపాడుకోవాలి. వ్యర్థాలను కాల్చడం వల్ల భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయి. దీంతో పెట్టుబడులు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. చీడపీడల ఉత్పత్తులు సైతం పెరుగుతుంది. నేల పరిరక్షణతో పాటు వాతావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు బాధ్యత అని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు.
ఏ ఈ ఓ కార్తీక్ మాట్లాడుతూ..పంట కోతల తర్వాత మిగిలే వ్యర్థాలను పొలాల్లో కాల్చడం వల్ల నేల సారవంతం దెబ్బతినడమే కాక, పర్యావరణానికి మరియు మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ ప్రమాదకరమైన పద్ధతిని నివారించడానికి వ్యవసాయ శాఖ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. పంట అవశేషాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలుభూసారం నాశనంమంటల తీవ్రతకు నేలలోని నత్రజని భాస్వరం మరియు పొటాషియం వంటి విలువైన పోషకాలు ఆవిరైపోతాయి మిత్ర సూక్ష్మజీవుల మరణం భూమికి మేలు చేసే బ్యాక్టీరియా, వానపాములు మరియు ఇతర సూక్ష్మజీవులు మంటల్లో కాలి మట్టి గట్టిపడుతుంది. కాలుష్యం - అనారోగ్య సమస్యలు పొలాలు కాల్చడం వల్ల గాలి కాలుష్యం విపరీతంగా పెరిగి, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. రైతులకు హెచ్చరిక మరియు ప్రత్యామ్నాయాలు భారీ జరిమానా నిబంధనలను ఉల్లంఘించి పొలాల్లో పంట అవశేషాలను తగులబెట్టే రైతులకు వ్యవసాయ శాఖ జరిమానా విధిస్తుంది. ప్రత్యామ్నాయ పద్ధతులు పంట వ్యర్థాలను కాల్చేయడానికి బదులుగా, వాటిని రోటోవేటర్ లేదా మల్చర్ సాయంతో భూమిలోనే కలియదున్నాలి. దీనివల్ల వ్యర్థాలు కుళ్లిపోయి భూమికి మంచి సేంద్రీయ ఎరువుగా మారుతాయి. పంట అవశేషాల కాల్చివేతపై జరిమానా విధించే అవకాశం ఉందని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కార్తీక్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి పాఠశాలలో ఘనంగా ముగిసిన 15 రోజుల సమ్మర్ క్యాంప్

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ ఎస్. రామారావు, సర్పంచ్ వత్సవాయి పద్మావతి**




**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి : ప్రతినిధి.** పదో తరగతిలో 564 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం సాధించిన పందిళ్ళపల్లి విద్యార్థి
పందిళ్ళపల్లి:
స్థానిక పాఠశాలలో గత 15 రోజులుగా ఎంతో ఉత్సాహంగా సాగిన వేసవి శిబిరం (సమ్మర్ క్యాంప్) ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎ.వీ) దొండపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎన్. శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో (సూపర్విజన్) ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఎస్. రామారావు పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మావతి హాజరయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. గత 15 రోజులుగా విద్యార్థులకు చదువుతో పాటు యోగా, జూడో, స్కిప్పింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, బ్యూటీషియన్ కోర్సు, డ్రాయింగ్‌లతో పాటు బేసిక్ సైన్స్, మ్యాథ్స్, సోషల్ వంటి అన్ని అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ యాక్టివిటీస్ అన్నీ పిల్లల్లో మోటివేషన్ పెంచడానికి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు.
అదే ఉత్సాహంతో వచ్చే ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎంఈఓ రామారావు
ముఖ్యఅతిథి ఎంఈఓ ఎస్. రామారావు మాట్లాడుతూ.. ఈ ఏడాది విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, 564 మార్కులతో మండలంలోనే ద్వితీయ స్థానం సాధించి పందిళ్ళపల్లి స్కూల్ సరికొత్త రికార్డు సృష్టించిందని అభినందించారు. వచ్చే విద్యాసంవత్సరంలో కూడా ఇదే రకమైన ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందుతుందని, కాబట్టి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, సర్పంచ్ సహకారంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను (ఎన్‌రోల్‌మెంట్) మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు.
బడిబాట కార్యక్రమానికి మా పూర్తి సహకారం: సర్పంచ్ వత్సవాయి పద్మావతి
గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మావతి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా 'బడిబాట' కార్యక్రమంలో తాము చురుగ్గా పాల్గొని, తల్లిదండ్రులను చైతన్యపరుస్తామని తెలియజేశారు.
ఈ ముగింపు వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అంతా పాల్గొని, విద్యార్థులు కొత్త విద్యాసంవత్సరంలో పాటించవలసిన పలు కీలక సూచనలు, నియమాలను వివరించారు. శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి :**భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్లు, పేషెంట్లతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదివారం రాత్రి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా సమైక్య నూతన బిల్లింగ్ ప్రారంభోత్సవం

- సర్పంచ్ కేతేపల్లినర్సయ్య
- ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మేకలమల్లారెడ్డి



**పెన్ సత్తా ప్రతినిధి :** ఈరోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న పర్రెడ్డిగూడెం గ్రామంలో మహిళా సమైక్య నూతన బిల్లింగ్ ప్రారంభోత్సవంసందర్భంగా ముఖ్య అతిథులుగా మండలఎంపిడిఓ సరోజ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి కలిసి ప్రారంభించారు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని గ్రామాలకు నూతన సమైక్య సమాభావన సంఘం బిల్డింగ్లను మంజూరు చేయడం జరిగిందని వారు అన్నారు ప్రతి గ్రామంలో అన్ని గ్రామాల సర్పంచులు గ్రామాలలో నూతన సమ భావన సంఘాల భవనాలు నిర్మించి మహిళలకు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ రంగనాథ్ కాంగ్రెస్ నాయకులు అంబంటి బాల్ రెడ్డి రిటైర్డ్ టీచర్ పాపిరెడ్డి మాజీ నెంబర్ సత్యనారాయణ రెడ్డి గ్రామ కార్యదర్శి రేణుక సిసి సైదులు ఈవో అధ్యక్షురాలు పత్తిపాటి రేణుక ఈవో ఏ కందుల వెంకన్న అంగన్వాడీ టీచర్ సురభి సుగుణ ఆశ వర్కర్ కందుల స్వర్ణగ్రామ మహిళ సంఘ సభ్యురాలు గ్రామ పెద్దలు మరియు నాయకులుమహిళా సంఘ సభ్యులు గ్రామ పెద్దలు మరియు నాయకులు అందరు పాల్గొన్నారు

## కీర్తిశేషులు ఓర్సు అంజయ్య అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటీ అనంతరెడ్డి.



**వలిగొండ మండలం పెన్ సత్తా ప్రతినిధి :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న వేములకొండ గ్రామంలో మండల నాయకులు కీర్తిశేషులు ఓర్సు అంజయ్య అనారోగ్యం చేత పరమపదించినారు.
వారి అంతిమయాత్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మరియు గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం గ్రామపంచాయతీ పాలకమండలి వార్డు నెంబర్లు ఉపసర్పంచి,బంధుమిత్రులు అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్లబీడు గ్రామంలో ఘనంగా స్వేరోస్ విక్టర్ డే సంబరాలు...



**పెన్ సత్తా ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ ధరూర్ మండలం మర్లవీడు గ్రామంలో స్వేరోస్ ఆధ్వర్యంలో విక్టరీ డే సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు దేవన్న గారు,గ్రామ సర్పంచ్ ఆనంద్ పాల్గొనడం జరిగింది,
ఈ కార్యక్రమాన్ని స్వేరో అంతంతో ప్రారంభించి స్వేరో జెండా ఆవిష్కరణ చేయడం మరియు
అతి చిన్న వయసులోనే ఎవరెస్టు శిఖరం అధిరోహించడానికి అవకాశం కల్పించిన సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగాన్ని మరియు వారు చేసిన కృషిని ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు మరియు యువకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది,
ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సుధాకర్ స్వేరో నవీన్ స్వేరో, ఇమ్మానియేల్ స్వేరో దావీదు స్వేరో మరియు గ్రామ పెద్దలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# రైతుల ఫిర్యాదుతో రైస్ మిల్లుల్లో మంత్రి జూపల్లి మెరుపు తనిఖీలు.



**పెన్ సత్తా ప్రతినిధి** :నాగర్‌కర్నూల్: రైతుల ఫిర్యాదులపై స్పందించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లులను ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.
మంత్రి ఈరోజు సత్యసాయి రైస్ మిల్లు, చందుబట్ల శ్రీ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్‌లను స్వయంగా పరిశీలించారు. ధాన్యం లోడుతో వచ్చిన లారీలను రోజుల తరబడి అన్‌లోడ్ చేయకుండా నిలిపివేస్తున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి జూపల్లి, రైతులను ఇబ్బంది పెట్టే ధోరణిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ధాన్యం అన్‌లోడింగ్‌ను తక్షణమే వేగవంతం చేయాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు

# పిడుగుపాటుకు 90000/- వేల రూపాయలు విలువగల ఎద్దు మరణించింది...

**పెన్ సత్తా ప్రతినిధి :** మల్దకల్ మండలం చెర్ల గార్లపాడులో విషాదం: ఆదివారం రాత్రి పిడుగుపాటుకు రూ.90000 /-వేల ఎద్దు మృతి
మల్దకల్ మండల పరిధిలోని చెర్ల గార్లపాడు గ్రామంలో ఆదివారం రాత్రి సంభవించిన ప్రకృతి వైపరీత్యం ఒక రైతు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.నిన్న ఆదివారం రాత్రి ఈ ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ క్రమంలోనే ఒక్కసారిగా పిడుగు పడటంతో గ్రామానికి చెందిన రైతు దంపతులకు చెందిన ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.




స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. చెర్ల గార్లపాడు గ్రామానికి చెందిన నీలవేణి, రామాంజనేయులుదంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు.వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రాణప్రదంగా పెంచుకుంటున్న సుమారు 90000/- రూపాయల విలువైన ఎద్దు ఆదివారం రాత్రి కురిసిన వర్షంలో పిడుగుపాటుకు గురై మరణించింది. ఎద్దు ఖరీదు
రూ. 90000/- విలువైన ఎద్దు మృత్యువాత పడటంతో ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ప్రభుత్వం, రెవెన్యూ మరియు పశు సంవర్ధక శాఖ అధికారులు వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేసి ఆ పేద రైతు కుటుంబానికి తగిన అత్యవసర పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మత్స్య సహకార సంఘం ఎన్నికల నామినేషన్ల స్వీకరణ.

- ఎన్నికల అధికారి కోర్ర సురేష్.



వలిగొండ మండలం **పెన్ సత్తా ప్రతినిధి** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఎన్నికల అధికారి కోర్ర సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మే 25 నుండి 28 వరకు ఉ.11 గంటల నుండి 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ,మే 29న పరిశీలన మే 30న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు రెండు నామినేషన్లు వచ్చాయని.
.సంఘంలో 258 మంది సభ్యులు ఉన్నారని అందరూ ఓటింగ్ లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# తండాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాను

- దేవుడి ఆశీస్సులతో సేవే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రయాణం
- పిల్లుట్ల రఘు బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మఠంపల్లి పెన్ సత్తా ప్రతినిధి** :సందీప్ నాయక్ గుగులోతు ఈరోజు మఠంపల్లిమండలం కృష్ణ తండ గ్రామంలోని బొడ్రాయి నాలుగో వార్షికోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు. ఈ కార్యక్రమంలో పాల్గొని బొడ్రాయి దగ్గర కొబ్బరికాయ కొట్టి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి బోనాలు సమర్పించారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో సరదాగా డాన్స్ వేసిన పిల్లుట్ల రఘు. అనంతరం రఘు మాట్లాడుతూ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అందరూ ధైర్యంగా ఉండాలి ఎవరు అధైర్య పడొద్దు ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటదని తెలియజేశారు. అక్రమ కేసులు పెడితే ఎవరిని వదిలేది లేదని తెలియజేశారు. ఆ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉంటాయని తెలియజేస్తూ గతంలో ఓజోఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులుపిల్లుట్ల రఘు కృష్ణ తండా గ్రామంలోని ఆంజనేయస్వామి దాదాపు 8 లక్షల వరకు (దేవాలయానికి ధ్వజస్తంభం, రంగులు, బండలు మరియు ప్లాస్టింగ్)లి చేయించాను అని గుర్తు చేసుకున్నారు. ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు మాజీగ్రాజ జగన్ నాయక్ గ్రామ యువకులు నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మహిళా వారోత్సవాలు.

**గర్భిణులతో వంటల కార్యక్రమం, తల్లులతో ప్రతిజ్ఞ: పోషకాలపై అవగాహన కల్పించిన సిడిపిఓ జ్యోతి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి** :సోమవారం భద్రాచలం సెక్టార్ పరిధిలోని ఎస్ ఆర్ ఎన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో 99వ రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని భద్రాచలం సెక్టార్ సిడిపిఓ జ్యోతి అన్నారు.
మహిళా వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలతో కలిసి ప్రత్యేకంగా వంటల కార్యక్రమాన్ని (కుకింగ్ ప్రోగ్రామ్) నిర్వహించడం జరిగిందని, గర్భధారణ సమయంలో ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో ప్రత్యక్షంగా వివరించడానికే ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె అన్నారు.
ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. దైనందిన జీవితంలో స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు మరియు



పోషకాలతో కూడిన ఆహారాన్ని భాగం చేసుకోవాలని ఆమె తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం కేంద్రానికి వచ్చిన తల్లులందరితో పిల్లల ఆరోగ్యం, సంరక్షణ మరియు సరైన పోషణపై ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం సెక్టార్ పరిధిలోని సూపర్వైజర్ అనసూయ, చంద్రకళ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు మరియు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాటిమధును హత్య చేసిన హాశీతకులనుకఠినంగా శిక్షించాలి




**మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్**

**సూర్యాపేట జిల్లా పెన్ సత్తా ప్రతినిధి :**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్కారం గ్రామం మాజీ సర్పంచ్ చింతలపాటి మధును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని గరేడేపల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ అన్నారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చింతలపాటి మధు , బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకమైన నాయకుడని ఆ గ్రామ పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నాడని అతని అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ గూండాలు అతికిరాతకంగా చింతలపాటి మధును హత్య చేసి ఎస్సారెస్పీ కాలువలో పడేయటం చాలా దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు మధు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో మధు కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని ప్రజలకు అనేక రకాలైన హామీలు ఇచ్చి హత్యా రాజకీయాలు చేస్తున్నారని వారు అన్నారు హంతకులు వెనుక ఎంతటి వారు ఉన్నా కూడా ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేకుండా శిక్షించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలనాయకులుబాలు నాయక్ రవీందర్ నాయక్ శ్రీనివాస్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బచ్చలకూరి కోటయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎండ సహాయక చర్యలు చేపట్టాలి సిపిఎం డిమాండ్

**సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్**



**పెన్ సత్తా ప్రతినిధి** :ఈరోజు గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి సంబంధిత ఆర్ఐ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ ఎండలు రాష్ట్రవ్యాప్తంగా 45 46 డిగ్రీల సిఎస్ ఉండటం వలన ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలు నిష్ట పెట్టుకుని మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు గ్రామాల్లో గ్రామ పంచాయతీల దగ్గర ప్రజలందరి పిలిచి ఎండ తీవ్రత గురించి గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని కోరారు దాంతోపాటు గ్రామాల్లో మంచినీటి సౌకర్యం పై ఆరాతీయాలని మంచినీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు కిందిస్థాయి ఉద్యోగులని ఎండలు దృష్టిలో పెట్టుకొని సమన్యాయం పాటించి కిందిస్థాయి ఉద్యోగాలను కూడా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని కోరారు ఎలక్ట్రిసిటీ అధికారులని మండల పరిషత్ హెల్త్ ఆల్ డిపార్ట్మెంట్ అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి అధికారులు పురమాయించి గ్రామసభలు ఏర్పాటు చేసి మంచినీటిపై కరెంటుపై ఎండ తీవ్రత పై పవర్ ఎస్ ప్యాకెట్ల వలన జరిగే ఉపయోగం గురించి అన్నిటిపై తగు చర్యలు తీసుకునేటట్టుగా తాసిల్దార్ వెంటనే మీటింగ్ కండక్ట్ చేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మండల సైదులు కార్యంగుల పాపయ్య ఆర్ నాగరాజు చిలకపత్రి జీలకర్ర పెంటయ్య మార్కపొడి వీరస్వామి నంద్యాల పిచ్చిరెడ్డి విజయ్ బెజ్జం గోపి రాములమ్మ రాచమల్ల సుధాకర్

# చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి కలెక్టర్ కు వినతి




**తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్**

**పెన్ సత్తా ప్రతినిధి** :చేనేత ,పవర్ లూమ్ కార్మికులకు జియో టాక్ ఆధారంగా ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇప్పించి అర్హులైన అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు
సోమవారం చేనేత కార్మిక సంఘం, మరియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సంఘాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘం ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిన ఫలితంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని జీవో ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ జీవో ఆధారంగా చేనేత, పవర్లూమ్ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి ప్రభుత్వము నుండి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో సహకార సంఘాల సభ్యులకు, నిరుపేద చేనేత కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్ ఇచ్చేవారు ప్రస్తుతం ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో 50 సంవత్సరాలు నిండినప్పటికీ పెన్షన్ కు నోచుకోవడం లేదు నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకుంటే గుర్తింపు కార్డులు అడుగుతున్నారు. జియో టాక్ కలిగిన పవర్లూమ్ ,చేనేత కార్మికులకు జియో టాక్ నెంబర్ ఉన్నప్పటికీ గుర్తింపు కార్డులు లేవు వాటి ఆధారంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్ కు అర్హత పొందే విధంగా చూడగలరని కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యను మానవతా దృక్పథంతో ఆలోచించి జియో టాక్ ఉన్న ప్రతి పవర్లూమ్, చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్ మంజూరు చేయించగలరని కోరారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ ఉపాధ్యక్షులు గడ్డం దశరథ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు కోశాధికారి గంజి రాజేష్ ఆలుగొండ మధు, వనం రాములు శ్రీరంగం,వెలుగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు
దండంపల్లి సత్తయ్య
జిల్లా ప్రధాన కార్యదర్శి
తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా

# తెలుగు రాష్ట్రాల్లో సర్ సెగలు

దేశవ్యాప్తంగా పలు వివాదాలతో సంచలనం రేపుతున్న ఓటర్ల జాబితా ప్రక్షాళన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సెగ ఇక తెలుగు రాష్ట్రాలకు తాకనుంది. వేసవి కాలం ముగిసి తొలకరి రుతుపవనాలు ప్రవేశించే జూన్ నెలలో తెలంగాణలో 'సర్' వేడి మొదలుకానుంది. ఇప్పటికే దేశంలో రెండు దశల్లో ముగిసిన ఓటర్ల జాబితా ప్రక్షాళన తుది మూడో దశలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా మొత్తం 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపట్టనున్నారు. మొదటి రెండు దశల్లో పశ్చిమబెంగాల్, అసోం, బీహార్, తమిళనాడు, కేరళ, రాష్ట్రాల్లో అక్కడి అసెంబ్లీ ఎన్నికల ముందు 'సర్' ప్రక్రియ నిర్వహించడంతో ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు చాలా కాలం ఉన్నా రాష్ట్రంలో 'సర్' రాజకీయ వేడి పుట్టించింది. స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎలాంటి విమర్శలు ఎదుర్కోకుండా నిష్పక్షపాతంగా తెలంగాణలో 'సర్'ను విజయవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర ఓటర్లు కోరుకుంటున్నారు. కాలానుగుణంగా దేశంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. దేశంలో ఇంతకుముందు 195152, 1960, 1980, 1993, 1995, 2002 2004 సంవత్సరాల్లో దేశంలో 'సర్' ప్రక్రియ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను సవరించారు. 2025 26లో భాగంగా తొలుత బీహార్‌లో, అనంతరం 12 రాష్ట్రాల్లో 'సర్' నిర్వహించి, ఇప్పుడు చివరగా 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 'సర్' చేపట్టేందుకు సిద్ధమైంది. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, చనిపోయిన వారు, చిరునామా మారిన వారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నావారు, అర్హత లేని వారి పేర్లను తొలగించి ప్రక్షాళన చేయడమే 'సర్' లక్ష్యమని ఎన్నికల సంఘం పదేపదే చెబుతున్నా దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమియేతర పార్టీలు మాత్రం 'సర్' ప్రక్రియను 'ఎంపిక చేసిన ప్రక్షాళన'గా విమర్శిస్తున్నాయి. దీనిపై పలు రాజకీయ పార్టీలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నాయి. 'సర్' ప్రక్రియ ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా నిర్వహించడం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘంపైన ఉంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని ఎన్నికల సంఘం చెబుతున్నా తెలంగాణలో రాజకీయ పార్టీలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం అధికారులను కలిసి తమ సందేహాలు, సూచనలు తెలియజేస్తున్నారు. పార్టీలు తమ నేతలను, కార్యకర్తలను 'సర్'పై జాగృతం చేశాయి. మొదటి రెండు దశ 'సర్' ప్రక్రియలో దాదాపు 7.2 కోట్ల ఓట్లు తొలగించబడ్డాయి. అదే సమయంలో సుమారు 2 కోట్ల మంది ఓటర్లను చేర్చారు. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే బీహార్‌లో 65 లక్షలు (8.3%), ఉత్తరప్రదేశ్‌లో 2.5 కోట్లు (13%), తమిళనాడులో 97.3 లక్షలు (14%), పశ్చిమబెంగాల్‌లో 90 లక్షలు (11%), గుజరాత్‌లో 70 లక్షలు (14.5%), మధ్యప్రదేశ్‌లో 34.25 లక్షలు (6%), రాజస్తాన్‌లో 31 లక్షలు (5.7 ు), చత్తీస్‌గఢ్ లో 25 లక్షలు (11%) ఓట్లు 'సర్'లో తొలగించారు. మరోవైపు గోవా, లక్షద్వీప్, అండమాన్ నికోబార్‌లో పూర్తి గణాంకాలు వెల్లడి కాలేదు. సర్' ప్రక్రియ చేపట్టిన రాష్ట్రాల్లో ప్రధానంగా బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, అసోంలో వివాదాలు రేగాయి. బీహార్‌లో మొదట కోటి వరకు ఓట్లు తొలగిస్తారనే ప్రచారం జరిగినా రాజకీయ దుమారం, న్యాయస్థానాల జోక్యంతో చివరికి 65 లక్షల ఓట్లు రద్దు అయ్యాయి. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్‌లో 'సర్' దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఉన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు పారదర్శకత కోసం న్యాయమూర్తులను పరిశీలకులుగా నియమించి ప్రజాస్వామ్యంపై భరోసా కలిగించింది. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చింది. పశ్చిమబెంగాల్‌లో బిఎల్‌ఒలపై ఒత్తిడి పెరిగి దురదృష్టవశాత్తు కొంత మంది మరణించిన ఘటనలు కూడా జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల ముగిసిన తర్వాత కూడా ఇంకా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల తొలగింపు కేసులు న్యాయస్థానాల్లో ఉన్నాయి. తమిళనాడులో నాడు అధికారంలో ఉన్న డిఎంకె 97 లక్షల ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టింది. అసోంలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల అంశంతో 'సర్' సున్నితంగా మార్చింది. పలు రాష్ట్రాల్లో 'సర్' వివాదాస్పదమైన నేపథ్యం లో తెలంగాణలో కూడా ఎలా జరుగుతుందో అదే ఆందోళన కలగడం సహజమే. తెలంగాణలో 'సర్' నిర్వహణలో భాగంగా 2026 జూన్ 25 నుంచి జూలై 24 వరకు బిఎల్‌ఒలు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను ధ్రువీకరించనున్నారు. జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది జాబితా అక్టోబర్ 1 లేదా అక్టోబర్ 10న విడుదల చేసే అవకాశముంది. రాష్ట్రంలో ఇప్పటికే ర్యాండవ్? మ్యాపింగ్ చేపట్టారు. 2002 ఓటర్ల జాబితాతో సరిపోలుస్తూ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.32 కోట్ల మంది ఓటర్లుండగా ఇప్పటివరకు జరిగిన మ్యాపింగ్ ఆధారంగా 50 లక్షలకుపైగా ఓటర్లు తగ్గవచ్చనే అంచనాలున్నాయి. ఎన్నికల సంఘం రూపొందించిన 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్‌తో బోగస్, డూప్లికేట్, రెండు చోట్ల ఉండే ఓట్లు తొలగించే వీలుంది. ప్రధానంగా గ్రేటర్ శివార్లలో, కొత్త కాలనీల్లో భారీగా ఓట్లు తొలగించడం, జోడించడం జరిగే అవకాశాలున్నాయి. బిఎల్‌ఒలు, ఎన్యూమరేటర్లు రెండు మూడు సార్లు వచ్చి మరీ తనిఖీలు చేసిన తర్వాతనే తుది జాబితాను రూపొందిస్తారు. ఓటరు రిసిప్ట్ కాపీని డిజిటల్ రికార్డులో భద్రపరుస్తారు. ఓటర్లు 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ రుజువుగా చూపించవచ్చని ఎన్నికల సంఘం ప్రకటించింది ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో 'సర్'లో కేంద్రబిందువుగా మారే అవకాశాలున్నాయి. నగరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఏపి నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన వారితోపాటు ఇతర దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు భారీగా ఉన్నారు. వీరిలో కొందరికి రెండు రాష్ట్రాల్లోనూ ఓట్లుండే అవకాశాలున్నాయి. మ్యాపింగ్‌లో ఓటర్లు కనిపించకపోవడంతో ఇక్కడ 'సర్' ప్రక్రియలో ఓట్లు తొలగింపు వివాదం కావచ్చు. నగరంలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు నకిలీ పత్రాలతో ఓటర్లుగా ఉన్నారనే ఆరోపణలున్న నేపథ్యంలో సదరు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకొనే అవకాశాలుంటాయి. సున్నిత ప్రాంతాల్లో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకొని 'సర్'ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే నగరంలో మ్యాపింగ్ చేపట్టడంలో కొన్ని రాజకీయ పార్టీలు జోక్యం చేసుకోవడంతో అనర్హులు విధులు నిర్వహిస్తున్నరనే ప్రచారం జరుగతున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే తెలంగాణలో కూడా 'సర్' వివాదాస్పదమయ్యే అవకాశాలున్నాయి.ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఎన్నికల సంఘంతోపాటు రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పోలింగ్ బూత్ స్థాయిలో అధికారిక బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్‌ఒ), రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్‌ఎ) పాత్ర క్రియాశీలకమైంది. తెలంగాణలో ఒక్కో బిఎల్‌ఒ పరిధిలో సగటున 930 మంది ఓటర్లున్నారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలోనే ఓటర్ల జాబితా రూపొందిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉంటే వివాదాలు అరికట్టవచ్చు. ప్రజాస్వామ్యానికి ఎన్నికల ప్రక్రియ పునాది. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా కీలకం. ఓటర్ల జాబితా ప్రక్షాళన 'సర్'పై రాజకీయ ఒత్తిళ్లు లేకుండా, పారదర్శకంగా ప్రక్రియ సాగితేనే ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. అనర్హులను తొలగించి అసలైన అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తే దేశంలో వివాదాస్పదం అవుతున్న 'సర్' నిర్వహణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది. కాబట్టి 'సర్' ప్రక్రియ రాజకీయ వివక్ష లేకుండా నిజాయితీగా, పారదర్శకంగా జరిగితేనే ఎన్నికల సంఘం చెబుతున్న "ప్యూరిఫికేషన్"పై ప్రజల్లో "క్లారిఫికేషన్" వస్తుంది. 'సర్' అందరికీ సమ్మతం కావాలి. లేదంటే తెలంగాణలో కూడా 'సర్' మరో రాజకీయ తుపానుగా మారే అవకాశాన్ని కొట్టిపారేయలేం.


# ముసుగులు తొలగిన మతతత్వం!



'వారు నాకు ఓటు వేయలేదు. వారి బాగోగులకు నేను బాధ్యత వహించను'-- పశ్చిమ బెంగాల్ శాసనసభకు కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే రితేశ్ తివారీ అన్న మాటలవి. ఈ ఉద్ఘాటన మానవ ధర్మ ప్రేరితమేనా? ఒక్క క్షణం ఆలోచించండి. ఆ మాటల్లోని అనైతికత, దుర్మార్గం అర్థమవుతుంది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధి అలా మాట్లాడవచ్చునా? పరిపాలన, పౌరసత్వ హక్కులు ఇప్పుడు మతపరమైన ఓటింగ్ సరళిపై ఆధారపడి ఉన్నాయని ఆ ప్రజాప్రతినిధి ప్రభావశీలంగా సూచించడమే కాదూ ఆ ప్రకటన? ముస్లింలు తనకు ఓటు వేయనప్పుడు తాను ప్రాతినిధ్యం వహించేందుకు వారు సరైన అర్హులు కారని ఆ బెంగాలీ ఎమ్మెల్యే ఆ మాటలతో చెప్పకనే చెప్పాడు. రవీంద్రుడి ఆత్మ క్షోభించి ఉంటుంది. విశాల భారతావని ఆ మహాకవిని మరచిపోనట్లయితే కొత్త 'ప్రజాప్రతినిధి' కుత్సిత పలుకులకు భగ్గుమనేది కాదూ? అలా జరగలేదు! ఇదే, బహుశా, ఈ బెంగాల్ ముచ్చటలోని అత్యంత ఆందోళనకరమైన విషయం. వర్తమాన భారతదేశంలో నేడు మనం కంటున్నవీ వింటున్నవీ కేవలం మతతత్వ రాజకీయాలు కావు. అవి ఇంతకు ముందు కూడా ఉన్నాయి. ఇప్పుడు మనం చూస్తోంది మతతత్వ రాజకీయాల సర్వవ్యాపకత్వం. అవును, అవి సర్వసాధారణమైపోయాయి. ఆ బెంగాలీ అన్న మాటలను గతంలో ఎవరైనా వదరి ఉంటే వారి రాజకీయ జీవితాలకు అవి భరతవాక్యాలు అయివుండేవి. అయితే ఇప్పుడు అవి కేవలం ఎన్నికల ప్రలాపమని, పట్టించుకోవల్సినంత ముఖ్యమైనవి ఏ మాత్రం కావని కొట్టివేస్తున్నారు! మత ప్రాతిపదికన ప్రజలను సమీకరించేందుకు రాజకీయులు ఇంకెంత మాత్రం సంకోచించడం లేదు. గతంలో గోప్యంగా చేసిన ఆ పనిని ఇప్పుడు బాహాటంగా అడ్డూ అదుపులేని రీతిలో నిస్సంకోచంగా చేస్తున్నారు. అందుకే కాబోలు భారత జాతీయ కాంగ్రెస్‌ను 'కొత్త ముస్లిం లీగ్' అని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు అభివర్ణించారు. రిజిజు వ్యాఖ్య వెనుక ఉన్న వాదన ఏమిటో నిశితంగా చూద్దాం. అసోం, బెంగాల్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు అందరూ దాదాపుగా ముస్లిం అభ్యర్థులే అయినందున కాంగ్రెస్ ఒక మతతత్వ పార్టీగా పరిణమించింది. అవును, అసోంలో ఎన్నికైన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో 18 మంది ముస్లింలే. అలాగే బెంగాల్‌లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువురూ ముస్లింలే. సరే, కేరళలో కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఎన్నికల్లో జయాపజయాలను ప్రభావశీలంగా నిర్ణయించే రాజకీయ శక్తి. అయితే కాంగ్రెస్‌ను మతతత్వ పార్టీగా నిందిస్తున్నవారు ఒక వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు 650 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో అత్యధికులు ముస్లిమేతరులే. అయినప్పుడు కాంగ్రెస్ మతతత్వ పార్టీ ఎలా అయింది? ఆ ప్రశ్నకు సమాధానం అంక గణితంలో కాకుండా రాజకీయ సందేశం-- ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు చేసే ప్రసంగాలు, ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారం-- లో ఉన్నది. ముస్లింల రాజకీయ ప్రాతినిధ్యాన్ని అనుమానాస్పదం చేయడమే అసలు లక్ష్యం. ప్రధానస్రవంతి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులుగా ముస్లిం అభ్యర్థులు చెప్పుకోదగిన సంఖ్యలో ఎన్నికైనప్పుడు సదరు పార్టీపై మతతత్వ పార్టీ అనే ముద్ర వేయడమే అటువంటి వ్యాఖ్యలు చేసేవారి అభీష్టం. మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యాన్ని చట్టవిరుద్ధం చేయడం, మెజారిటీ వర్గ ఆధిపత్యాన్ని జాతీయ వాదంగా చూపడమే రిజిజు వ్యాఖ్య పరమార్థం. ఈ రాజకీయ విలోమం చాలా చాలా ప్రమాదకరమైనది. బెంగాల్‌లో సువేందు అధికారి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన హిందువులకు బీజేపీకి ఓటువేయమని బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. గెలిచిన తరువాత వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఏ ప్రతిపక్ష నాయకుడు అయినా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ముస్లిం ఓటర్లకు తమ పార్టీకి ఓటువేయమని విజ్ఞప్తి చేసి ఉంటే ఏమయివుండేది? లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత హిందువులపైనే ఎందుకు మోపుతున్నారని పలువురు తరచు ప్రశ్నిస్తున్నారు. ముస్లిం ఓటర్లు ప్రధానంగా ముస్లిం అభ్యర్థులకే ఎందుకు ఓటు వేస్తున్నారు? ముస్లిం ఓటర్లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం నుంచి హిందూ అభ్యర్థి విజయం సాధించగలడా? ఇవి న్యాయబద్ధమైన ప్రశ్నలే. వీటికి సమాధానం ఒక రాజకీయ వాస్తవాన్ని గుర్తించడంలో ఉన్నది: భారత జనాభాలో హిందువులు 80శాతంగా ఉన్నారు. పరిపూర్ణ భద్రతా భావంతో నిండు ఆత్మ విశ్వాసంతో ఉన్న మెజారిటీ హిందువులు మాత్రమే దేశం మెజారిటేరియన్ జాతీయవాదంలోకి జారిపోకుండా నివారించగలరు. సరే, లౌకికవాదం బలహీనపడడం బీజేపీతో మాత్రమే ఆరంభమయిందా? అలా భావించడం, ఆ సంక్షోభానికి ఆ పార్టీనే తప్పుపట్టడమంటే ఆత్మ వంచన చేసుకోవడమే అవుతుంది. లౌకికవాద పార్టీలుగా పరిగణన పొందుతున్న రాజకీయ పక్షాలు రెండు చారిత్రక తప్పిదాలకు పాల్పడ్డాయి. ముస్లింల సామాజిక పురోగతి, ఆర్థికాభ్యుదయానికి చిత్తశుద్ధితో కృషి చేయకుండా వారిని తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఓటు బ్యాంకుగా చూడడం మొదటి చారిత్రక నేరం. మితవాద ముస్లిం మతాచార్యుల ఒత్తిడికి లొంగిపోయి షాబానో కేసు తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడమైనా, లేదా ప్రాంతీయ పార్టీలు తమ ప్రతీకాత్మక రాజకీయాల ద్వారా ముస్లింల అభద్రతా భావాన్ని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడమైనా ముస్లింలకు తరచు పంపుతున్న సందేశం: మాకు ఓటు వేయండి. మిమ్ములను హిందూ మితవాదుల నుంచి సంరక్షిస్తాం. సంరక్షణ రాజకీయంగా మారింది. అయితే సాధికారత అరుదుగా లభించింది. లౌకికవాద పార్టీలు పాల్పడిన రెండో చారిత్రక తప్పిదం కూడా మొదటిదాని వలే లౌకికవాద విలువలకు తీవ్ర నష్టం చేసింది. హిందూ ఓట్లను బీజేపీకి కోల్పోతామనే భయంలో లౌకికవాదాన్ని దృఢవిశ్వాసంతో పరిరక్షించడానికి బదులుగా మృదు హిందుత్వను పాటించడంలో ఉత్సాహం చూపాయి. తద్వారా బీజేపీని సమర్థంగా ఎదుర్కోగలమని విశ్వసించాయి. 1980ల్లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం బాబ్రీమసీదుకు దశాబ్దాలుగా వేసి ఉన్న తాళాలను తెరవడాన్ని గుర్తు చేసుకోండి. అలాగే 2017లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ సందర్శించని హిందూ దేవాలయం ఏదైనా ఉన్నదా? లౌకికవాద పార్టీలు ఎప్పుడైతే మృదు హిందూత్వను పాటించడంలో నిమగ్నమయ్యాయో అప్పుడే మతవాద భావజాలానికి రాజకీయ ఆమోదం లభించేందుకు అనుద్దేశపూర్వకంగా తోడ్పడ్డాయి. దీనికి తోడుగా అస్తిత్వ రాజకీయాలు ప్రబలమయ్యాయి. ముస్లింలకు మరింత అధికంగా రాజకీయ ప్రాతినిధ్యం, వారు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు మొదలైన అంశాల ప్రాతిపదికన అసదుద్దీన్ ఓవైసీ తదితర ముస్లిం నాయకులు అస్తిత్వ రాజకీయాలను బలోపేతం చేశారు. మృదు హిందుత్వ, అస్తిత్వ రాజకీయాలు ఒక విషవలయమై మున్నెన్నడూ లేని ప్రమాదకర పరిస్థితికి దారితీశాయి. హిందూ మెజారిటీవాద రాజకీయ ప్రలాపాలు ముస్లింలలో అభద్రతా భావాన్ని పెంపొందించాయి. ఈ అభద్రత ముస్లిం అస్తిత్వ రాజకీయాలను బలోపేతం చేశాయి. తీవ్రవాద ముస్లిం రాజకీయాలు హిందువుల్లో భయాందోళనలు సృష్టించి మితవాద, మతవాద భావజాలాలవైపు మొగ్గేలా చేశాయి. ఇదిలా వుండగా రాజ్యాంగ బద్ధ పాలన కుంచించుకుపోవడం అంటే రాజ్యాంగ సంస్థలు బలహీనపడడం, సమాఖ్య పాలనా పద్ధతులు క్షీణించడం, ప్రజాస్వామ్య నియమాల ఉల్లంఘన ఆరంభమయింది. రాజకీయ ఆమోదయోగ్యతను మతపరమైన గుర్తింపు నిర్ణయించడమే ఆ విపత్కర మార్పుకొక నిదర్శనం. దశాబ్దాల క్రితం ఎ.ఆర్. అంతూలే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. హిందూ ఓటర్లు అత్యధికంగా ఉన్న కాన్పూర్ నుంచి 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా అరిఫ్ మహమ్మద్ ఖాన్ గెలుపొందారు. ఇప్పుడు అటువంటి విజయాలను ఊహించగలమా? 20 కోట్ల మందికి పైగా ముస్లింలు ఉన్న భారత్‌లో ఒక్క రాష్ట్రానికి సైతం ముస్లిం ముఖ్యమంత్రి లేడు; 18 రాష్ట్రాలలో ముస్లిం మంత్రి ఒక్కరంటే ఒక్కరూ లేరు; బెంగాల్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ ఎమ్మెల్యేలలో ఒక్క ముస్లిం కూడా లేడు; పన్నెండేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తరపున లోక్‌సభకు ఎన్నికైన ముస్లిం ఎంపీ ఒక్కరూ లేరు. హిందూత్వ అప్రతిహత పురోగతి మూలంగా రాజకీయ భారతంలో ముస్లింలు ఉనికిని దాదాపుగా కోల్పోయినట్టుగా కనిపిస్తోంది. ఒక మత వర్గాన్ని ప్రధానస్రవంతి రాజకీయాల నుంచి మినహాయిస్తే 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' (అందరి సహకారంతో అందరి అభివృద్ధి) అనే పాలనా ఆదర్శం ఎలా సాకారమవుతుంది? ఇవి ఇబ్బందికరమైన ప్రశ్నలు. అయితే పాలకులకు బాధాకరమనిపించే ప్రశ్నలు అడగడాన్ని ఆపివేస్తే ప్రజాస్వామ్యం నశించిపోతుంది. మతతత్వ రాజకీయాలను ఇప్పుడు ఇంకెంత మాత్రం పథ భ్రష్ట వ్యవహారాలుగా చూడకపోవడమే వర్తమాన భారతదేశ అసలు విషాదం. వాటిని ఎన్నికల సర్వసాధారణ విషయంగా అంగీకరించడం అంతకంతకూ అధికమవుతోంది. ఇదే నిజమైన ప్రమాదం. మన ప్రజాస్వామ్యానికి సంభవిస్తున్న ఎనలేని హాని. దేశ పౌరులు ప్రాథమికంగా ఒకరినొకరు సహచర భారతీయులుగా కాకుండా హిందువులుగా, ముస్లింలుగా భావించుకోవడం ప్రారంభమైతే మన రాజ్యాంగ లౌకికవాదం అంతఃశక్తిని కోల్పోయి నిరర్థకమవుతుంది. ఇదే సంభవిస్తే మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం సంకుచితమైపోతుంది. పౌరసత్వ విశాల భావనలు నశించిపోతాయి. మతవిశ్వాసాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు మృగ్యమైపోతాయి. స్వరూప స్వభావాలు మారిపోయిన రాజకీయ భారతం అశుభ సూచకమైన 'హిందూ పాకిస్థాన్' సదృశమవుతుంది.

# బొగ్గు నుంచి గ్యాస్

**ముంబై :** భారతదేశం ఇంధన దిగుమతులపై ఎంతగా ఆధారపడి ఉందో ఇటీవలి ఘటనలు మరోసారి ఉద్ఘాటించాయి. ఎల్ఎన్‌జీలో 42 శాతం ఖతార్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. అయితే తాజాగా పశ్చిమాసియా యుద్ధం కారణంగా అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడిచేశాయి. ఇరాన్ గల్ఫ్ దేశమైన ఖతార్‌పై దాడిచేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తడంతో భారత్‌కు ఎల్ఎన్‌జీ సరఫరా 30 శాతం పడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం గ్యాస్ సరఫరా తగ్గడం కేవలం భారత్ సమస్య మాత్రమే కాదు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్ స్థిరత్వానికి కూడా హెచ్చరిక.కేంద్ర ప్రభుత్వం ఎల్ఎన్‌జీ కొరత తీర్చడానికి కీలక నిర్ణయం తీసుకుంది. 37,500 కోట్ల రూపాయలతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుకు చేపట్టిన నిర్ణయం సమయోచితం మాత్రమే కాదు, దూరదృష్టి కలిగిన వ్యూహాత్మక చర్య. బొగ్గు నుంచి గ్యాస్ ఉత్పత్తి చేసే ఈ సాంకేతికత ద్వారా దేశం దీర్ఘకాలికంగా విదేశీ ఆధారాలను తగ్గించుకోవడం సాధ్యమవుతుంది.ఖతార్, దుబాయ్ వంటి దేశాలపై ఎల్ఎన్‌జీ కోసం అత్యధికంగా ఆధారపడటం భారత్ శక్తి భద్రతకు పెద్ద ముప్పు. భౌగోళిక రాజకీయ సంక్షోభాలు ఎప్పుడు ఏ రూపంలో మన సరఫరా గొలుసును దెబ్బతీస్తాయో చెప్పలేం. గతంలో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం కూడా ఇంధన ధరలను పెంచి భారత్‌ను ఇబ్బంది పెట్టింది. ఇలాంటి సందర్భాల్లో స్థానిక ఉత్పాదకతను పెంచకపోతే, ఆర్థిక వ్యవస్థ మీద ఒత్తిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో మోదీ సర్కారు చేపట్టిన కోల్ గ్యాసిఫికేషన్ కార్యక్రమం భారత్ చరిత్రలో మొదటి సారి ఇంత పెద్ద స్థాయిలో చేపట్టిన ప్రయత్నం. దేశంలో సమృద్ధిగా ఉన్న బొగ్గు వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, సింథటిక్ గ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా దిగుమతులు తగ్గించి, విదేశీ మారక నిల్వలను కాపాడవచ్చు.ఈ ప్రాజెక్టు విజయవంతమైతే ఖతార్‌పై మాత్రమే కాక, మొత్తం ఇంధన దిగుమతులపై ఆధారం తగ్గుతుంది. ఉపాధి అవకాశాలు పెరగడం, బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల అభివృద్ధి, శక్తి భద్రత వంటి బహుముఖ




ప్రయోజనాలు ఉన్నాయి. అంతేకాకుండా, ఇది ప్రపంచానికి ఒక మార్గదర్శకంగా నిలవవచ్చు. ఖతార్ వంటి దేశాలపై ఆధారపడిన అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఇలాంటి మార్గాలు అన్వేషించేలా చేస్తుంది. అయితే, ఈ ప్రయత్నం సవాళ్లు లేకుండా కాదు. పర్యావరణ భద్రత, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, ఆధునిక టెక్నాలజీ అవసరం ఉంది. కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ (సీసీఎస్) వంటి సాంకేతికతలను తప్పనిసరిగా అనుసరించాలి. ప్రారంభ దశలో ఖర్చులు ఎక్కువైనా, దీర్ఘకాలిక లాభాలు భారీగా ఉంటాయి.ఇంధన రంగంలో స్వాతంత్ర్యం సాధించడం ఏ దేశానికైనా జాతీయ భద్రతకు సమానం. ఖతార్ సంక్షోభం భారత్‌కు ఒక కఠిన హెచ్చరికగా మారి, స్వయం సమృద్ధి వైపు వేగంగా అడుగులు వేయడానికి కారణమైంది. మోదీ సర్కారు చేపట్టిన కోల్ గ్యాసిఫికేషన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తే, ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాకుండా, భారత్ ఇంధన విధానంలోనే ఒక చారిత్రక మలుపుగా నిలుస్తుంది. ఈ దిశలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ రక్షణ, సమర్థవంతమైన అమలుతో ఈ ప్రయత్నం పూర్తి విజయం సాధించాలని ఆశిద్దాం.

# సంపాదకీయం

## సిల్వర్‌లైన్.. ఓ గుణపాఠం!

ఒక సమాజం తన భవిష్యత్తును ఎలా ఊహించుకుంటుందో.. ఆ ఊహను నిజం చేసే మార్గాన్ని ఎంత పారదర్శకంగా ఎంచుకుంటుందో.. -ఈ రెండింటి మధ్య సమతుల్యత దెబ్బతిన్నప్పుడు అతిపెద్ద కలలు సైతం కుప్పకూలిపోతాయి. కేరళ చరిత్రలో అలాంటి మహత్తర స్వప్నమే -సిల్వర్‌లైన్ సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్. తిరువనంతపురం నుంచి కాసరగోడ్‌కు 530 కిలోమీటర్ల దూరం. దాదాపు 12 గంటల ప్రయాణ సమయాన్ని కేవలం నాలుగు గంటలకు కుదించాలన్న ఈ రూ.64వేల కోట్ల ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు.. కేరళ రవాణారంగంలో విప్లవాత్మక మలుపు అవుతుందని భావించారు. గంటకు 200 కిలోమీటర్ల వేగంతో, 11 స్టేషన్లతో, తొమ్మిది బోగీల ఆధునిక రైళ్లతో దక్షిణ-ఉత్తర కేరళలను ఒక్క సూత్రంతో కలపాలన్నది ప్రాజెక్టు లక్ష్యం. ఈ స్వప్నాన్ని వాస్తవం చేయడానికి 2017 జనవరిలోనే కేరళ రైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (కె-రైల్) ఏర్పడింది.. కేరళ ప్రభుత్వం, భారతీయ రైల్వే 51:49 నిష్పత్తిలో భాగస్వాములైన సంయుక్త సంస్థగా. 2021లో కేరళ కేబినెట్ సూత్రప్రాయ ఆమోదముద్ర వేసి, భూసేకరణ కోసం కిఫ్బీ (KIIFB) ద్వారా దాదాపు రూ.2,100 కోట్లు సమకూర్చేందుకు సిద్ధమైంది. అప్పటి వామపక్ష ప్రజాతంత్ర ఫ్రంట్ ప్రభుత్వం దీనిని తన అభివృద్ధి అజెండాకు చిహ్నంగా భావించింది. కానీ 2026 మే 20న యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం ఈ కారిడార్‌ను అధికారికంగా డీనోటిఫై చేయడంతో ఒక మహత్తర స్వప్నంగా మొదలైన ప్రయాణం వివాదాలు, ప్రజా వ్యతిరేకత, ఆర్థిక సందేహాల మధ్య నేలకూలింది. ముఖ్యమంత్రి విడి సతీశన్ మాటల్లో చెప్పాలంటే -తాము హైస్పీడ్ రైలు అభివృద్ధికి వ్యతిరేకం కాదు. కానీ సిల్వర్‌లైన్ "పర్యావరణ విపత్తు" అయినట్లే "ఆర్థికంగా ఆచరణసాధ్యం కానిది" కూడా. ప్రాజెక్టును వ్యతిరేకించిన వారిపై నమోదైన పోలీసు కేసులన్నింటినీ ఉపసంహరిస్తామన్న ప్రకటన.. ఈ నిర్ణయం వెనుక ఉన్న రాజకీయ, సామాజిక ఉద్రిక్తతలకు అద్దం పడుతుంది.

సిల్వర్‌లైన్ వైఫల్యానికి కారణాలు బహుముఖం. వాటిలో ప్రధానమైనది.. భూసేకరణ ప్రక్రియలో రేకెత్తిన ప్రజాగ్రహం. ప్రాజెక్టు కోసం 1,221 హెక్టార్ల భూమి స్వాధీనం చేసుకోవాల్సి ఉండగా, 9,300కు పైగా నిర్మాణాలు ప్రభావితమై, 20వేలమంది నిర్వాసితులయ్యే ప్రమాదం తలెత్తింది. ముందస్తు నోటీసు లేకుండా అధికారులు సర్వే రాళ్లు నాటడం, పోలీసు బలగాల నీడలో సర్వేలు నిర్వహించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలించాయి. చెంగన్నూర్ సమీపంలోని కొళువల్లూర్, చంగనస్సేరి దగ్గర మడప్పల్లివంటి ప్రాంతాల్లో తలెత్తిన సర్వే బలప్రయోగం మరింత ఉద్రిక్తతలు పెంచింది. 2021 అక్టోబర్‌కు 14 గ్రామాల్లో 42.6 కిలోమీటర్ల మేర దాదాపు 1,651 సర్వే రాళ్ళను కట్టుదిట్టమైన పోలీసు రక్షణ మధ్య నాటారు. రాళ్ళు పీకివేయడం, నిరసనలు, పోలీసు మోహరింపు, న్యాయపోరాటాలు.. ఈ పరిణామాలు చివరికి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాల అండతో రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా రూపాంతరం చెందాయి. పరిపాలనాపరంగా చూస్తే 2021 ఆగస్టులో జిల్లాలవారీగా ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేసి, కేరళ సర్వే అండ్ బౌండరీస్ చట్టం-1961 కింద సర్వే నోటీసులు, 2013నాటి భూసేకరణ, పునరావాస చట్టం కింద సేకరణ చర్యలు చేపట్టారు. కానీ ప్రక్రియ వివాదాస్పదమైంది. సేకరణకు గుర్తించిన భూఖండాలు ఆచరణలో స్తంభించిపోవడంతో -వేలాది నివాసితులు తమ ఆస్తులను అమ్మలేక, తనఖా పెట్టలేక, అభివృద్ధి చేయలేక ఇబ్బందులు పడ్డారు. ప్రాజెక్టు సామాజిక ప్రభావ మదింపు, సేకరణ విధానాలు న్యాయస్థానాల్లో సవాలు చేయబడ్డాయి. పెరుగుతున్న ప్రతిఘటనను చల్లార్చేందుకు ప్రభుత్వం 2022లో రూ.13,265 కోట్ల పరిహార ప్యాకేజీ ప్రకటించి, మార్కెట్ విలువకు నాలుగు రెట్ల వరకు పరిహారంతోపాటు గృహ సహాయాన్ని హామీ ఇచ్చింది. అయితే ఇది కేరళ ఆర్థిక వ్యవస్థపై మరింత భారం మోపుతుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేశారు. భూసేకరణకు జియోస్పేషియల్ సాంకేతికతను వాడేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా నిరసనలు సద్దుమణగలేదు. సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలపై తలెత్తిన సందేహాలు ఈ స్వప్నాన్ని మరింత పెళుసుగా మార్చాయి. మొదటిది -వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రోజుకు 80,000 మంది ప్రయాణికులని, కిలోమీటరుకు రూ.2.75 చార్జీ ఆధారంగా వార్షికంగా రూ.1,605 కోట్ల ఆదాయాన్ని అంచనా వేయగా, ఇవి అత్యధికంగా ఆశావహ అంచనాలని పలువురు భావించారు. రెండవది -సంప్రదాయ బ్రాడ్‌గేజ్ నెట్‌వర్క్ బదులు స్టాండర్డ్ గేజ్‌ను ఎంచుకోవడంపై సాంకేతిక ఆందోళనలు తలెత్తాయి. సెమీ-హైస్పీడ్ నిర్వహణకు అడ్డుగా నిలిచే అడ్డ, నిలువు మలుపులను ఇంజనీర్లు ఎత్తిచూపారు. మూడవది -డీపీఆర్ వ్యయాన్ని దాదాపు రూ.63,000 కోట్లుగా చూపితే, నీతి ఆయోగ్ మదింపు దాదాపు రూ.1.25 లక్షల కోట్లకు చేరవచ్చని అంచనా వేసిందని వార్తలొచ్చాయి. ఈ అపార అంతరం ఆర్థిక సందేహాలను బలపరిచింది.

పర్యావరణ కోణం.. ప్రాజెక్టుపై తీవ్రమైన అభ్యంతరాలను లేవనెత్తింది. ప్రతిపాదిత కారిడార్ చిత్తడి నేలలు, పక్షుల ఆవాసాలు, వరద ముంపు ప్రాంతాల గుండా సాగుతుండటంతో.. భారీ కట్టలు (ఎంబాంక్‌మెంట్లు) నీటి ప్రవాహ మార్గాలను అడ్డగించి వర్షాకాలంలో వరదలను మరింత తీవ్రతరం చేస్తాయని నిపుణులు హెచ్చరించారు. పర్యావరణ సున్నితత్వం అధికంగా ఉన్న కేరళవంటి రాష్ట్రంలో ఇలాంటి హెచ్చరికలు తేలికగా కొట్టిపారేయదగినవి కావు. చివరగా, అన్నింటినీ మించి.. ఈ ప్రాజెక్టుకు రైల్వే శాఖ తుది ఆమోదాన్ని ఇవ్వలేదు. ప్రస్తుత మౌలిక సదుపాయాలతో ఇది అనుకూలంగా లేదని, జాతీయ రైలు నెట్‌వర్క్ భవిష్యత్ విస్తరణకు అడ్డంకిగా మారవచ్చని పేర్కొంటూ రైల్వే వెనకడుగు వేయడంతో సిల్వర్‌లైన్ భవితవ్యం అంధకారంలో కూరుకుపోయింది. ఈ కారణాలన్నీ ఒకదానికొకటి కలగలసి, ఒక సమగ్ర సందేశాన్ని వినిపించాయి.

సిల్వర్‌లైన్ చరిత్ర మనకొక సరళమైన, గాఢమైన గుణపాఠాన్ని నేర్పుతుంది. ఏ రాష్ట్ర రవాణా వ్యవస్థనైనా ఆధునీకరించాలంటే -పారదర్శకత, శాస్త్రీయ అంచనాలు, ప్రజా విశ్వాసం అనే మూడు స్తంభాలుండాలి. అలాంటి ప్రాజెక్టులే కలకాలం నిలబడతాయి. ఏ ఒక్కటి తడబడినా, ఎంత మహత్తరమైన వెండిరేఖ అయినా చెరిగిపోక తప్పదు. భవిష్యత్ కేరళ వేగాన్ని, పర్యావరణాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఒకే పట్టాలమీద నడిపించగలిగినప్పుడే -నిజమైన అభివృద్ధి గమ్యాన్ని చేరుకోగలదు!

జీవన మార్గం



## నీ రియల్ ఫ్రెండ్ నీకు తెలుసా!?

మనిషి జీవితంలో స్నేహానికి మించిన ఆస్తి లేదు. భూమ్మీదకు వచ్చినప్పుడు మనం కుటుంబాన్ని ఎంచుకోలేము కానీ కుటుంబంతో సమానమైన ఫ్రెండ్స్‌ని మాత్రం ఎంచుకోగలము! కానీ నేటి సోషల్ మీడియా యుగంలో 'ఫ్రెండ్ లిస్ట్' వేలల్లో ఉన్నా, మనసు విప్పి మాట్లాడుకునే మిత్రుడు ఒక్కడూ లేకపోవడం చేదు నిజం. స్నేహం అనేది కేవలం వాట్సాప్ మెసేజ్‌లకు, వారాంతపు పార్టీలకు పరిమితం కాకూడదు. అది ఒక మానసిక రక్షణ కవచం. మరి ఆ బంధాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడం ఎలా?

**అరిస్టాటిల్ సిద్ధాంతం:** స్నేహం వెనుక పరమార్థం.. గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్.. స్నేహాన్ని మూడు రకాలుగా వర్గీకరించారు. మొదటిది 'ప్రయోజనం కోసం చేసే స్నేహం' (యుటిలిటీ). పనులు పూర్తయ్యే వరకే ఇది ఉంటుంది. రెండోది 'ఆనందం కోసం చేసే స్నేహం'. సరదాలకు మాత్రమే పరిమితం. మూడోది 'గుణగణాల ఆధారిత స్నేహం' (వర్చ్యూ). ఇదే అత్యున్నతమైనది! ఇందులో ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవిస్తారు. భేదభావాలను అంగీకరిస్తారు. మీ ఎదుగుదల చూసి మురిసిపోయేవాడే నిజమైన మిత్రుడు. మీలో ఏదైనా లోపమున్నా మొహం మీద చెప్పే ధైర్యం అతనికి ఉంటుంది. అదే సమయంలో ప్రపంచం నిన్ను తప్పు పట్టినప్పుడు నీ పక్షాన నిలబడతాడు.

**మంచి స్నేహం వర్సెస్ విషపూరితమైన బంధం**

మంచి స్నేహం అనేది ఫిల్టర్ లాంటిది. అది మీలోని నెగటివిటీని తొలగించి, మిమ్మల్ని ఉత్తమ వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది. కానీ నేటి కాలంలో 'టాక్సిక్' స్నేహితుల సంఖ్య పెరుగుతోంది.

**మంచి మిత్రులు:** మీ విజయాలను చూసి అసూయపడరు. మీరు తీసుకునే తప్పుడు నిర్ణయాలను కఠినంగా మందలించి, మిమ్మల్ని సరైన మార్గంలో పెడతారు. వారితో ఉన్నప్పుడు మీకు మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**చెడు స్నేహం:** వీరు మీ బలహీనతలను తమకు అనుకూలంగా మార్చుకుంటారు. మీకు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండరు. కానీ వారికి ఏదైనా పనిపడితే మాత్రం నిమిషాల్లో ప్రత్యక్షమవుతారు. అపజయం ఎదురైనప్పుడు జాలి చూపించినట్టు నటిస్తూనే, లోలోపల సంతోషపడతారు.

**నిజమైన తోడును వెతుక్కోవడం ఒక కళ..**

మంచి స్నేహితులు ఆకస్మికంగా దొరకరు. అది ఒక ఆర్గానిక్ ప్రాసెస్. స్నేహం కుదరాలంటే మొదట మీ విలువలు, ఆలోచనా సరళి కలిసే వ్యక్తులతో కలవాలి.

విలువలకు ప్రాధాన్యత: కేవలం సరదాలు, విలాసాలు కలిస్తే సరిపోదు. నైతిక విలువలు, జీవిత లక్ష్యాలు కలిసినప్పుడే ఆ బంధం చిరకాలం నిలుస్తుంది.

**కాలం పరీక్ష:** ఒక వ్యక్తితో పరిచయం కాగానే 'ప్రాణ స్నేహితుడు' అని ముద్ర వేయకండి. కష్టకాలంలో వారు ఎలా స్పందిస్తున్నారో గమనించండి. కాలమే నిజమైన మిత్రుడిని ఫిల్టర్ చేసి చూపిస్తుంది.

**మీరే మొదలుపెట్టండి:** మీరు ఒక మంచి మిత్రుడిని కోరుకునే ముందు, మీరు ఇతరులకు మంచి మిత్రుడిగా ఉండటం నేర్చుకోవాలి. పరస్పర గౌరవం, పారదర్శకత ఉన్నచోటే స్నేహం పరిమళం వెదజల్లుతుంది.

# భయపడాలా? జాగ్రత్తపడాలా!?



ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నాయా? అన్నట్టుంది దేశ వాతావరణం. రెంటచింతల, ఖమ్మం, పిడుగురాళ్ల మొదలు ఢిల్లీ వరకు -భూమి ఒక కొలిమిలా మారింది. భారత వాతావరణ శాఖ ఢిల్లీకి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసి, రాబోయే వారం రోజుల గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటొచ్చని హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్‌లోని బాందాలో 48 డిగ్రీలు, మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో 47.4 డిగ్రీలు, ఢిల్లీ రిడ్జ్‌లో 45.8 డిగ్రీలు -ఇవి కేవలం అంకెలు కావు.. దాటిపోతున్న ప్రమాద రేఖలు! ఢిల్లీలో గత 14 ఏళ్లలోనే అత్యంత వేడి రాత్రి నమోదవడం, రోహ్‌తక్‌లో సాధారణం కంటే 6.2 డిగ్రీలు, అంబాలాలో 7 డిగ్రీల అదనపు ఉష్ణోగ్రతలు రికార్డవడం.. ఇవన్నీ ఒక్కటే హెచ్చరికను వినిపిస్తున్నాయి: భారత్ మండిపోతోంది. మనమంతా జాగ్రత్తపడాల్సిన వేళ ఇది!!

రికార్డులు బద్దలవుతున్న వేళ

ఈ ఎండాకాలం.. సాధారణ ఎండాకాలం కాదు. ఏటా వేసవి వస్తుంది, వెళ్తుంది. కానీ ఈ ఏడాది దాని తీవ్రత, విస్తృతి రెండూ ఆందోళన కలిగిస్తున్నాయి. తూర్పు మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతాలు వేడిగుండంగా మారిపోతుండగా, వాయువ్య, మధ్య, తూర్పు భారతం అంతటా తీవ్ర వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరిక జారీ చేసింది. తెలుగు రాష్ట్రాలూ ఈ మంటలకు మినహాయింపు కాదు. రెంటచింతల (ఆంధ్రప్రదేశ్), ఖమ్మం (తెలంగాణ) 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో మాడిపోతున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్ వంటి సాధారణంగా చల్లని ప్రాంతాలతో సహా, దేశంలోని అనేక నగరాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 5 డిగ్రీలకు పైగా అధికంగా నమోదవుతున్నాయి. ఇది ఒక ప్రాంతానికో, ఒక రాష్ట్రానికో పరిమితమైన సమస్య కాదు. యావత్ దేశం ఎదుర్కొంటున్న ఉమ్మడి సవాలు.

తక్షణ కారణం వెనుక దాగిన పెద్ద ప్రశ్న

ఆకాశంలో మేఘాలు లేకపోవడం వల్ల గత నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇది తక్షణ, శాస్త్రీయ కారణం నిజమే. కానీ దీని వెనుక మరో పెద్ద, మరింత భయపెట్టే ప్రశ్న దాగి ఉంది. ఏటా ఈ మంట ఎందుకు మరింత తీవ్రమవుతోంది? ఎందుకు రికార్డులు ఏటా బద్దలవుతున్నాయి? దీని సమాధానం వాతావరణ మార్పులో, మన అభివృద్ధి నమూనాలో ఉంది. కర్బన ఉద్గారాలు పెరిగి భూగోళం వేడెక్కుతుండటంతో, వడగాల్పులు ఇప్పుడు మునుపటి కంటే ఎక్కువ తరచుగా, ఎక్కువ కాలం, ఎక్కువ తీవ్రతతో సంభవిస్తున్నాయి. మరోవైపు మన నగరాలు కాంక్రీట్ అరణ్యాలుగా మారిపోయాయి. చెట్లను నరికి, చెరువులను పూడ్చి, నీడనిచ్చే ప్రతి ఖాళీ స్థలాన్నీ భవనాలతో నింపేస్తున్నాం. ఈ కాంక్రీట్, తారు పగటిపూట వేడిని పీల్చుకుని రాత్రిపూట విడుదల చేస్తాయి. అందుకే నగరాల్లో రాత్రుళ్లు కూడా చల్లబడటం లేదు. ఢిల్లీలో 14 ఏళ్లలోనే అత్యంత వేడి రాత్రి నమోదవడం వెనుక ఈ 'అర్బన్ హీట్ ఐలాండ్' దుష్ప్రభావమే ఉంది. మనం ప్రకృతినుంచి ఎంత దూరమైతే, ప్రకృతి అంత తీవ్రంగా మనకు గుర్తు చేస్తోంది.

ఎవరికి ఎక్కువ ప్రమాదం

ఈ మంట అందరినీ ఒకేలా దహించదు. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడేవారికి హీట్ స్ట్రోక్ (వడదెబ్బ) ముప్పు చాలా ఎక్కువ. కానీ వీరికంటే ఎక్కువగా దెబ్బతినేది.. మండుటెండలో పనిచేయక తప్పని కోట్లాది మంది శ్రామికులు. భవన నిర్మాణ కూలీలు, రైతులు, వీధి వ్యాపారులు, రిక్షా-బైక్ డెలివరీ కార్మికులు -వీరికి ఇంట్లో కూర్చుని ఎండ తగ్గే వరకు వేచి ఉండే విలాసం లేదు. వేడి అనేది కేవలం వాతావరణ సమస్య కాదు. అది ఒక సామాజిక, ఆర్థిక న్యాయ సమస్య కూడా. ఎవరికి ఏసీ గది ఉందో, ఎవరికి నీడ కూడా దొరకదో.. ఆ అంతరమే ఈ మంటలో మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

వ్యక్తిగత జాగ్రత్తలు -తక్షణ రక్ష


ఈ ప్రమాదాన్ని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు సూచిస్తున్నారు. ఎండలు పెరిగే కొద్దీ శరీరంనుంచి చెమట రూపంలో నీరు భారీగా కోల్పోతాం. మన శరీర బరువులో దాదాపు 60 శాతం నీరే కావడంతో, ఈ లోటు ఇతర అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందుకే దాహం వేయకపోయినా తరచూ నీరు తాగడం అత్యవసరం. చెమటతోపాటు సోడియంవంటి ఎలక్ట్రోలైట్లు కూడా కోల్పోతాం కాబట్టి.. నీటితోపాటు మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్‌వంటివి తీసుకోవాలి. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య ఎండలోకి వెళ్లకుండా ఉండటం, తేలికపాటి లేత రంగు దుస్తులు ధరించడం, తల కప్పుకోవడం వంటివి సరళమైనవే అయినా ప్రాణాలను కాపాడగలవు. ఎవరికైనా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం అందించాలి.

వ్యవస్థాగత పరిష్కారమే అసలు మందు

అయితే వ్యక్తిగత జాగ్రత్తలు తాత్కాలిక రక్షణ మాత్రమే. ఏటా పునరావృతమయ్యే ఈ ఉత్పాతానికి శాశ్వత పరిష్కారం వ్యవస్థాగత మార్పులోనే ఉంది. ప్రభుత్వాలు సమగ్ర 'హీట్ యాక్షన్ ప్లాన్'లను రూపొందించి, వాటిని కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా చిత్తశుద్ధితో అమలు చేయాలి. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ప్రజలకు ఉచిత తాగునీటి కేంద్రాలు, నీడనిచ్చే విశ్రాంతి స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో శ్రామికుల పని వేళల్లో మార్పులు -ఇవన్నీ ప్రాణాలను రక్షించగలవు. నగరాల్లో పచ్చదనాన్ని పెంచడం, చెరువులను పునరుద్ధరించడం, వేడిని తగ్గించే 'కూల్ రూఫ్'వంటి సాంకేతికతలను ప్రోత్సహించడం దీర్ఘకాలిక అవసరం. అన్నింటికీ మించి -కర్బన ఉద్గారాలను తగ్గించడం, పునరుత్పాదక ఇంధనంవైపు మళ్లడం ద్వారా వాతావరణ మార్పు మూలాలపై దాడి చేయాలి. ఇది ఒక దేశం, ఒక ప్రభుత్వం పని కాదు -ప్రపంచమంతా కలిసి చేయాల్సిన పోరాటం.

ఇది హెచ్చరిక, విస్మరిస్తే విపత్తు

ఈ రోజు నమోదవుతున్న 48 డిగ్రీలు రేపటి సాధారణ ఉష్ణోగ్రత కాకూడదంటే -ఇప్పుడే మేల్కొనాలి. ప్రకృతి మనకు పదేపదే హెచ్చరికలు పంపుతోంది. ఈ హెచ్చరికలను అలవాటు పడిన అంకెలుగా చూసి విస్మరిస్తే, రాబోయే తరాలకు మిగిల్చేది మండే భూమి మాత్రమే! భూమిని చల్లబరచడమంటే మన ఇంటిని, మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడమే. ఒక చెట్టు నాటడం. ఒక చుక్క నీరు ఆదా చేయడం. ఒక మంచి విధానాన్ని రూపొందించి అమలు చేయించడం. ప్రతి చిన్న అడుగూ ఈ మంటను ఆర్పడంలో ఒక భాగమే! భారత్ మండిపోతోంది అన్నది భయపెట్టే వార్త. కానీ దాన్ని మనం ఆర్పగలమన్నది మనకున్న ఆశ. జాగ్రత్త పడదాం -శరీరానికీ, సమాజానికీ, భూమికీ!! ■




శరీరాన్ని శ్రద్ధగా చూసుకోవాలి. మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి. ఆహారపు అలవాట్లను జాగ్రత్తగా పాటించాలి. ఇవన్నీ ఒకెత్తు.. నిజంగా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచుకోవడం మరో ఎత్తు. ఎంత తెలుసుకున్నా.. ఎంత నిర్ణయించుకున్నా.. మొదటి అడుగు వేయనంతవరకూ మార్పు రాదు. ఈ రోజు తీసుకున్న ఒక్క మంచి నిర్ణయమే రేపటి ఆరోగ్యానికి బీజం. నీ శరీరం నిన్ను మోస్తున్న ఏకైక నేస్తం. దానిని నిర్లక్ష్యం చేయకు, ప్రేమించు. ప్రతి ఉదయం నీకు దొరికే కొత్త అవకాశం ఇది; నిన్నటి అలసటను వదిలేసి, నేడు నీ కోసం నువ్వు లేచి నిలబడు. ఎందుకంటే, నిన్ను నువ్వు చూసుకునే రోజే, నీ జీవితం నీవైపు చిరునవ్వుతో తిరిగి చూసే రోజు!

-మహాదేవ

వింతల్లో వింతలు

## ద వండర్ ఆఫ్ జరియా



నైజీరియాలో మహ్మూద్ సాదిస్ బుబా అనే యువకుడు తాను "ముప్పయ్యేళ్లవాడ"నని చెప్పి, పార్లమెంటు సీటు కోసం బరిలో దిగాడు! డ్వార్ఫిజం కారణంగా పొట్టిగా ఉన్నానని నమ్మించాడు. "ఇది నా కోసం కాదు, ప్రజల కోసం" అన్న అతని మాట సోషల్ మీడియాలో వైరలయ్యాయి. కానీ లీకైన పత్రాలు అతని అసలు పుట్టినతేదీ 2010 అని తేల్చాయి. అంటే పదహారేళ్ల పిల్లాడు! పాత టీచరూ రంగప్రవేశం చేశారు. చివరికి పార్టీయే అతన్ని డిస్క్వాలిఫై చేసింది. ఇప్పుడు అందరి ప్రశ్న ఒక్కటే. ఈ "జరియా అద్భుతం"" స్క్రీనింగ్‌ను దాటేశాడంటే, అది అమాయకత్వమా, లేక ఎవరో తెరవెనుక ఆడిన నాటకమా?

# ప్లే ఆఫ్స్‌లో నువ్వానేనా..

## రెండోసారి విజేత ఎవరయ్యేను..?

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ లీగ్ దశలో అదరగొట్టిన నాలుగు జట్లు ప్లే ఆఫ్స్ పోరుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఓసారి టైటిల్‌ను కొల్లగొట్టిన నాలుగు జట్లు రెండోసారి విజేతగా నిలిచేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. క్వాలిఫయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్.. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగ్గా రాణించిన ఈ నాలుగు జట్లు కీలకమైన నాకౌట్ దశలో గెలుపే లక్ష్యంగా ఆడనున్నాయి. మగళవారం నుంచి నాకౌట్ సమరం మొదలవ్వనుండగా.. ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ బలాబలాలు ఏంటో చూద్దాం.

ఐపీఎల్ -19వ సీజన్ తుది అంకానికి చేరుకుంది. ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లతో రంజుగా సాగిన లీగ్ దశ ముగియడంతో ప్లే ఆఫ్స్ సందడికి తెరలేవనుంది. గెలిస్తే ముందుకు.. ఓడితే ఇంటికి సూత్రం వర్తించనుండగా టైటిల్‌పై కన్నేసిన నాలుగు జట్లు గెలుపు వ్యూహాల్లో మునిగిపోయాయి. ఒకరిద్దరిపై కాకుండా సమిష్టిగా రాణిస్తేనే రెండోసారి ఛాంపియన్ అయ్యే అవకాశం ఉన్నందున.. ఏ పొరపాటుకు తావివ్వొద్దని ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ భావిస్తున్నాయి.

### బ్యాటుతో కోహ్లీ.. బంతితో భువి

తొలి టైటిల్ కోసం 18 ఏళ్లు నిరీక్షించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో ట్రోఫీని పట్టేయాలని ఉవ్విళ్లూరుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా 19వ సీజన్‌లో అడుగు పెట్టిన ఆర్సీబీ.. టాపార్డర్ విధ్వంసం, స్వింగ్ కింగ్ భువనేశ్వర్ విజృంభణతో 9 విజయాలతో టాప్‌లో నిలిచింది. ప్రతిసీజన్‌లో కుర్రాడిలా చెలరేగే విరాట్ కోహ్లీ(557 పరుగులు) ఈసారి పరుగుల వరద పారించగా.. మూడో స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పటీదార్ కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో బెంగళూరును నిలబెడుతున్నారు. ఓపెనర్‌గా వెంకటేశ్ అయ్యర్ రాణించగా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73, ముంబై ఇండియన్స్‌పై), టిమ్ డేవిడ్(70, చెన్నై సూపర్ కింగ్స్‌పై )లు ఒకట్రెండు మ్యాచుల్లో మెరిశారు. బౌలింగ్‌లో భువనేశ్వర్ పవర్ ప్లేలో నిప్పులు చెరుగుతున్నాడు. 24 వికెట్లతో పర్పుల్ క్యాప్ రేసులో ముందున్న భువి..



క్వాలిఫయర్ 1లో కీలకం కానున్నాడు. హేజిల్‌వుడ్ సైతం ప్రత్యర్థులను వణికిస్తుండగా.. రసిక్ దార్ సలాం సైతం వికెట్ల వేటతో యశ్ దయాల్ లేని లోటును భర్తీ చేయడం బెంగళూరుకు కలిసొచ్చింది.

### గుజరాత్ బలం వీళ్లే

అరంగేట్రం సీజన్ 2022లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఐపీఎల్ ట్రోఫీని ఒడిసిపట్టిన గుజరాత్ టైటాన్స్(+బయిుతీఫ్ ఎ్టుఅం) రెండో కప్‌ను తన్నుకుపోవాలనే కసితో ఉంది. ఈసారి కెప్టెన్ శుభ్‌మన్ గిల్(616 పరుగులు) జట్టును ముందుండి నడిపిస్తుండగా.. తమిళ తంబీ సాయి సుదర్శన్(638 పరుగులు) బ్యాటింగ్ యూనిట్‌కు వెన్నెముకలా నిలుస్తున్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో ఇద్దరూ ఒకట్రెండు స్థానాల్లో ఉన్నారంటే ఏ స్థాయిలో చెలరేగుతున్నారో అర్థమవుతుంది.

అయితే.. మిడిలార్డర్‌లో బట్లర్ .. సుందర్ మాత్రమే రాణిస్తుండడం గుజరాత్‌ను కొంత కలవరపరుస్తోంది. నిరుడు డ్రగ్స్ తీసుకొని పునరావాస కేంద్రంలో గడిపిన పేసర్ కగిసో రబడ(24 వికెట్లు) ఈసారి బెంబేలెత్తిస్తున్నాడు. సిరాజ్ జతగా కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను భయపెడుతున్నాడు. టెస్టు బౌలర్లైన ఈ ఇద్దరూ లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టిస్తూ గుజరాత్ గెలుపు గుర్రాలుగా అవతరించారు. ఆల్‌రౌండర్‌గా జేసన్ హోల్డర్ నూరుపాళ్లు న్యాయం చేస్తుండగా, మిస్టరీ స్పిన్నర్ రషీద్ ఖాన్ (19 వికెట్లు) మళ్లీ లయ అందుకోవడం గుజరాత్‌కు కొండంత బలం చేకూరింది.

### సన్‌రైజర్స్ కొత్తగా

గత మూడు సీజన్లలో టాపార్డర్‌నే నమ్ముకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్(ాబఅతీఅంవతీం ఎఎఎ్ముతీఝఎ) ఈసారి బౌలర్ల ప్రదర్శనతో విజయాలు సాధిస్తోంది. సొంతగడ్డపై వరసగా ఐదు.. మొత్తంగా 9 విజయాలతో అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీకి ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు విఫలమైనా కోలుకుంటోంది. అందుకు కారణం ఇషాన్ కిషన్(569 పరుగులు), హెన్రిచ్ క్లాసెన్. ఈ ఇద్దరూ మిడిల్ ఓవర్లలో తుఫాన్ ఇన్నింగ్స్‌తో స్కోర్ బోర్డును ఉరికిస్తున్నారు.

ఇదివరకులా 300లకు పైగా స్ట్రయిక్ రేటుతో కాకుండా సమయోచితంగా ఆడుతున్న క్లాసెన్ 606 పరుగులతో ఆరెంజ్ క్యాప్ రేసులో నిలిచాడు. ఆఖర్లో సలీల్ అరోరా, నితీశ్ రెడ్డి, స్మరణ్, అనికేత్‌లు దంచికొట్టగల సమర్థులే. బౌలింగ్ దళంలోని కుర్రాళ్లు ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్‌లు అద్భుతంగా రాణిస్తున్నారు. కెప్టెన్ కమిన్స్, ఇషాన్ మలింగలు ఓ చేయి వేస్తుండగా.. స్పిన్నర్ శివాంగ్ పొదుపుగా బౌలింగ్ చేస్తూ పరుగులను నియంత్రిస్తూ విజయాల్లో కీలకం అవుతున్నారు. 2016లో డేవిడ్ వార్నర్ సారథ్యంలో ట్రోఫీని ముద్దాడిన సన్‌రైజర్స్.. కమిన్స్ సారథ్యంలో 2024లో ఫైనల్ చేరినా రన్నరప్‌గా సరిపెట్టుకుంది.


### వైభవ్.. ఆర్చర్

తొలి సీజన్ ఛాంపియన్ రాజస్థాన్ రాయల్స్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయంతో ప్లే ఆఫ్స్ బెర్తు పట్టేసింది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ (583 పరుగులు, 37 బంతుల్లో శతకం) సుడిగాలి ఇన్నింగ్స్‌లతో ప్రత్యర్థులను భయపెట్టింది రాజస్థాన్. ప్రపంచస్థాయి బౌలర్లు బుమ్రా, కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్‌లను సైతం అలవోకగా ఎదుర్కొన్నఈ చిచ్చరపిడుగు ఏకంగా 53 సిక్సర్లు బాదడం విశేషం. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ దూకుడు.. ధ్రువ్ జురెల్, ఫెరీరా మెరుపులు తోడవ్వగా జైపూర్ ఫ్రాంచైజీ నాకౌట్ బరిలో నిలిచింది. చావోరేవో పోరులో జోఫ్రా ఆర్చర్ తానొక ఆల్‌రౌండర్ అనిపించుకున్నాడు.

స్పోర్ట్స్

## టీ20లో 200 కొడుతా

## వైభవ్ సూర్యవంశీ



**ముంబై:** వైభవ్ సూర్యవంశీభారీ స్టేట్మెంట్ ఇచ్చేశాడు. టీ20ల్లో వ్యక్తిగతంగా 200 పరుగులు సాధించాలనుకుంటున్నట్లు చెప్పాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని చెప్పాడు. ఐపీఎల్ 2026లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న వైభవ్.. అసాధారణ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో దాదాపు ప్రతి బౌలర్‌ను వైభవ్ చితకబాదాడు. ఇక టీ20 క్రికెట్ ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ కొట్టిన తొలి బ్యాటర్ కావాలనుకుంటున్నట్లు చెప్పాడు. టీ20 క్రికెట్‌లో ఇప్పటి వరకు విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ అత్యధికంగా 175 రన్స్ చేశాడు. ఆర్సీబీ జట్టు తరపున అతను ఆ స్కోర్ చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో పూణె జట్టుపై ఆ వ్యక్తిగత హయ్యెస్ట్ స్కోర్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును సూర్యవంశీ బద్దలు చేయాలనుకుంటున్నాడు. చరిత్రాత్మక ఇన్నింగ్స్‌ను టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపాడు. యూట్యూబ్ షో ద స్విచ్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ.. టీ20 క్రికెట్ మ్యాచ్‌లో 200 రన్స్ స్కోర్ చేయాలని ఉందని సూర్యవంశీ తెలిపాడు. గేల్ ఖాతాలో 175 రన్స్ ఉన్నాయని, ఆ మైలురాయిని దాటాలని ఉందా అని అడ్డగా, అవును ఆ రికార్డును బ్రేక్ చేయాలని ఉందన్నాడు. టీ20 మ్యాచ్‌లో 200 రన్స్ స్కోరు చేయనున్నట్లు తెలిపాడు.ఏదైనా మ్యాచ్‌లో 20 ఓవర్లు ఆడగలిగితే, అప్పుడు కచ్చితంగా ఆ రికార్డును బద్దలు కొడుతానన్నాడు.

## మాల్దీవుల ఒడ్డున ఈషా రెబ్బా సమ్మర్ ట్రీట్!



నూర్ మాథరు సొగసైన సాంప్రదాయ గ్లామర్‌తో తల తిప్పింది

తెలుగు బ్యూటీ ఈషా రెబ్బా అంటే టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. హోమ్లీ లుక్స్‌తోనే కాకుండా గ్లామరస్ రోల్స్‌తోనూ మెప్పించగల నటి ఈమె. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి. మాల్దీవుల వెకేషన్‌లో దిగిన ఈ హాట్ అండ్ స్టైలిష్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఈషా ఇచ్చిన సమ్మర్ ట్రీట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**మాల్దీవుల అందాల్లో తెలుగు పిల్ల:**

ఈషా రెబ్బా తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని మాల్దీవులకు వెళ్ళింది. అక్కడ దాలు అటోల్‌లోని ప్రైవేట్ ఐలాండ్ 'గాదిఫురి'లో ఉన్న లగ్జరీ రిసార్ట్ లో ఆమె బస చేసింది. అక్కడి అందమైన లొకేషన్లలో దిగిన ఫోటోలను తాజాగా సోషల్ మీడియాలో పంచుకుంది. "టేక్ మీ బ్యాక్" (నన్ను మళ్ళీ అక్కడికే తీసుకెళ్ళండి) అంటూ క్రేజీ క్యాప్షన్ కూడా పెట్టింది.

**కళ్ళు చెదిరే బికినీ లుక్:**

ఈ ఫోటో షూట్‌లో ఈషా రెబ్బా లుక్ చాలా హాట్‌గా ఉంది. ఆమె వైబ్రెంట్ టర్కోయిస్ కలర్ టూ-పీస్ బికినీలో మెరిసిపోయింది. క్లాసిక్ స్కూప్ నెక్ డిజైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్ ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్‌ను ఎలివేట్ చేసింది. స్విమ్మింగ్ పూల్ పక్కన, సముద్రపు ఒడ్డున ఉన్న వుడెన్ బోర్డ్‌వాక్‌పై ఈషా ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


**స్టైలిష్ కాంబినేషన్:**

బికినీపై ఈషా వేసుకున్న లేయర్ ఆమె స్టైల్‌ను మరింత పెంచింది. ఇక లైట్ వెయిట్ వైట్ లినన్ లాంగ్ స్లీవ్ షర్టును ఓపెన్‌గా వేసుకుని, బీచ్ కవర్-అప్‌లా దాన్ని స్టైల్ చేసింది. ఇక దీనికి తోడు కళ్ళకు పెట్టుకున్న డార్క్ గ్లాసెస్, కాళ్ళకు వేసుకున్న క్యాజువల్ బ్లాక్ స్లైడ్ శాండల్స్ ఆమె లుక్‌కు పర్ఫెక్ట్ మోడ్రన్ టచ్ ఇచ్చాయి.

**అంచెలంచెలుగా ఎదిగిన ఈషా:**

'అంతకు ముందు... ఆ తరువాత...' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత అమీతుమీ, అ, బ్రాండ్ బాబు, రాగల 24 గంటల్లో వంటి సినిమాలతో వైవిధ్యమైన నటిగా నిరూపించుకుంది. ఇక నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సిరీస్ 'పిట్ట కథలు'లోనూ నటించి మెప్పించింది. ఈ ఏడాది తరుణ్ భాస్కర్‌తో కలిసి 'ఓం శాంతి ఓం' మూవీలో నటించి హిట్ అందుకుని మరోసారి వార్తల్లో నిలిచింది.

తెలుగు అమ్మాయిలు గ్లామర్ పరంగా ఎవరికీ తీసిపోరని ఈషా రెబ్బా మరోసారి ప్రూవ్ చేసింది. మాల్దీవుల సముద్రపు గాలుల్లో ఆమె చేసిన ఈ సమ్మర్ ఫోటో షూట్ కుర్రాళ్లకు అస్సలు నిద్రపట్టకుండా చేస్తోంది.ఇక ఎప్పుడూ వైవిధ్యమైన పాత్రలతో మెప్పించే ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో టాలీవుడ్‌లో దూసుకుపోవాలని ఆశిద్దాం.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com